


సమాజ హితం - మా అభిమతం
www.arunaprabha.com

# అరుణ ప్రభ

ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
RNI NO. TEL TEL/2023/89778




రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 04 సంచిక : 225 పేజీలు : 12, వెల రూ. 5/- బుధవారం, అక్టోబరు 7, 2026

PUBLISHED FROM RANGAREDDY, HYDERABAD. CIRCULATED BY : RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD, CHITTOOR, VISAKHAPATNAM, SRIKAKULAM, ELURU, ONGOLE, VIJAYAWADA, SPSR NELLORE, PRAKASHAM, GUNTUR, KURNOOL, KADAPA

# ఢిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద ఉద్రిక్తత

## పోలీసుల అదుపులో రాహుల్ గాంధీ, ప్రియాంక..

సీఈసీ రాజీనామా
కోరుతూ ఢిల్లీలో విపక్షాల భారీ నిరసన

పార్లమెంట్ నుంచి
ఈసీ కార్యాలయానికి ఇండియా కూటమి ర్యాలీ

బారికేడ్లు ఎక్కి నిరసన తెలిపిన రాహుల్ గాంధీ

రాహుల్, ప్రియాంక, అఖిలేశ్ సహా
పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఆకాశవాణి భవన్‌లో
బైఠాయించి కొనసాగుతున్న ఆందోళన



దేశ రాజధాని ఢిల్లీ మంగళవారం విపక్షాల ఆందోళనతో దద్దరిల్లింది. ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'ఇండియా' కూటమి చేపట్టిన నిరసన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు, హైడ్రామాకు దారితీసింది.

- మిగతా 2వ పేజీలో

## ఎర్రవల్లి భూములపై

# సీఎం రేవంత్ సమీక్ష

- ం సర్వేలో 45 ఎకరాల భూమి తేడా ఉన్నట్టు గుర్తింపు
- ం రికార్డులు సమర్పించాలని కేసీఆర్ కుటుంబానికి నోటీసులు
- ం అదే భూమిలో అమరవీరుల కాలనీ నిర్మాణానికి ఆదేశం
- ం జూన్ 2 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచన

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాల భూముల సర్వే నివేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో రెవెన్యూ రికార్డుల ప్రకారం 388 ఎకరాలు ఉండగా, క్షేత్రస్థాయి సర్వేలో కేవలం 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. దీంతో గల్లంతైన 45 ఎకరాల భూమి ఎక్కడుందో వెంటనే గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ భూమిని గుర్తించేందుకు ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాలకు సర్వే నోటిఫికేషన్లు జారీ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, సంబంధిత రెవెన్యూ రికార్డులను

- మిగతా 2వ పేజీలో






## భారత వాయుసేన నూతన అధిపతిగా అశుతోష్ దీక్షిత్

- ప్రస్తుతం వైస్ చీఫ్‌గా ఉన్న దీక్షిత్‌కు పదోన్నతి
- అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న అమర్ ప్రీత్ సింగ్
- 3,500 గంటలకు పైగా ఫైటర్ జెట్ నడిపిన అనుభవం
- త్రివిధ దళాల సమన్వయం, ఆధునికీకరణపై దృష్టి

## కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు రద్దు..

## కొత్త స్టీల్ బ్రిడ్జికి తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్

కొత్తగా స్టీల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం

ఈ నిర్ణయంతో ప్రభుత్వానికి సుమారు రూ. 1200 కోట్ల ఆదా

కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే ట్రాఫిక్ విధానం శాశ్వతం

వచ్చే ఏడాదికల్లా కొత్త వంతెన పూర్తి చేస్తామన్న జీహెచ్‌ఎంసీ



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని కేబీఆర్ నేషనల్ పార్క్ చుట్టూ గతంలో ప్రతిపాదించిన బహుళ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం రద్దు చేసింది. వాటి స్థానంలో సరికొత్తగా డిజైన్ చేసిన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో సుమారు రూ. 1,200 కోట్ల ప్రజాధనం ఆదా కానుంది. సవరించిన

- మిగతా 2వ పేజీలో



## సీఎం, డిప్యూటీ సీఎం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్..

- ం స్థానిక పోరుపై చంద్రబాబు, పవన్ మంతనాలు
- ం ముఖ్యమంత్రి చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ
- ం స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహంపై ప్రధాన చర్చ
- ం శక్తిసామర్థ్యాల ఆధారంగానే సీట్ల పంపకంపై నిర్ణయం
- ం బీసీ రిజర్వేషన్లపై సుప్రీం తీర్పు తర్వాతే ఎన్నికల షెడ్యూల్
- ం వైసీపీకి ఒక్క స్థానం దక్కకుండా చూడాలనే పట్టుదల

2లో

రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మధ్య కీలక సమావేశం జరిగింది. మంగళవారం ఉదయం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి పవన్ కల్యాణ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా పవన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు.

## రాష్ట్రంలో సరికొత్త రికార్డు స్థాయికి విద్యుత్ డిమాండ్

- ం కరెంట్ డిమాండ్‌లో బిగ్ రికార్డ్.. 20 వేల మెగావాట్లకు చేరిక.!
- ం పులిచింతల పవర్ ప్లాంట్‌ను పరిశీలించిన భట్టి విక్రమార్క
- ం ఎల్‌నినో ప్రభావంతో 4 వేల మెగావాట్ల జలవిద్యుత్ తగ్గుదల
- ం విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తున్న సంస్థలు






## మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి

- ఈ నెల 17న అంబర్‌పేటలో బతుకమ్మ సంబరాలకు పిలుపు
- మహిళా శక్తికి బతుకమ్మ ప్రతీక అన్న కిషన్ రెడ్డి
- మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని ప్రశంస
- డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం నవంబర్‌లో పాదయాత్ర

## స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా..

## సుప్రీంకోర్టులో గెలుస్తాం

- ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చలు జరిపిన టీడీపీ నేతలు
- బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని రామ్మోహన్ నాయుడు ప్రశ్న
- బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని మండిపాటు

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు సుప్రీంకోర్టులోనూ పూర్తి అవకాశం ఉందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

- మిగతా 2వ పేజీలో



అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
బుధవారం, అక్టోబరు 7, 2026

## ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష...

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించాలంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి నోటీసులు ఇవ్వాలని స్పష్టం చేశారు. సర్వే నంబర్ 325లోని భూమిని అమరవీరుల కుటుంబాల కోసం కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్కడ 'అమరవీరుల కాలనీ' నిర్మించి, వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. ఈ నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు అప్పగిస్తూ, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని ప్రభుత్వ, అసైన్డ్ భూములపై సమగ్ర విచారణ జరపాలని గతంలో అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ ఆదేశాల మేరకే రెవెన్యూ అధికారులు ఇటీవలి వారాల్లో ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

## ఢిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)



కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం 'నిర్వాచన్ సదన్' వైపు నిరసన ర్యాలీగా బయలుదేరారు. అయితే, ఆకాశవాణి భవన్ సమీపంలో పోలీసులు భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, నేతలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ బారికేడ్లు ఎక్కి, చేతిలో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ తన నిరసనను తీవ్రతరం చేశారు. అనంతరం ఇతర నేతలతో కలిసి రోడ్డుపైనే బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఢిల్లీ పోలీసులు రంగప్రవేశం చేసి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, టీఎంసీ, శివసేన (యూబీటీ) సహా పలువురు విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని బస్సుల్లోకి ఎక్కించారు. ఓటర్ల జాబితాల సవరణలో పారదర్శకత లోపించిందని, అవకతవకలు జరుగుతున్నాయని విపక్షాలు గత కొద్ది వారాలుగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నాయి. ఈసీలో అంతర్గత విభేదాలు ఉన్నాయని కూడా వార్తలు వచ్చాయి. దీనిపై రాహుల్ సోషల్ మీడియాలోనూ స్పందించారు. "జ్ఞానేశ్, ఇక ముగిసింది. రాజీనామా చేయాల్సిన సమయం వచ్చింది" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా..
## సుప్రీంకోర్టులో గెలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ లక్ష్యంతోనే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని తెలిపారు. ఢిల్లీలో ఈరోజు న్యాయనిపుణులతో అచ్చెన్నాయుడు, అనగాని సత్య ప్రసాద్, పార్థసారథి, రామ్మోహన్ నాయుడు చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని ప్రశ్నించారు. వారికి రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. 34 శాతం కోటాను పునరుద్ధరిస్తే బీసీలకు సుమారు 16,800 పదవులు దక్కుతాయని... ఇది రాజకీయ అంశం కాదని, సామాజిక న్యాయానికి సంబంధించిన విషయమని స్పష్టం చేశారు. కొన్ని రాష్ట్రాలు బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చే మార్గాలను అన్వేషిస్తున్నాయని, ప్రభుత్వం కూడా సమస్యను జటిలం చేయకుండా పరిష్కారం కోసం చూస్తోందని వివరించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం చట్టాన్ని సవరించకుండానే రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి ఎందుకు తగ్గించిందని నిలదీశారు. దీనివల్ల వేలాది మంది బీసీ నేతలు పదవులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 1987లో టీడీపీనే బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిందని, ఆ తర్వాత చంద్రబాబు హయాంలో దాన్ని 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు.

## రాష్ట్రంలో సరికొత్త రికార్డు స్థాయికి విద్యుత్ డిమాండ్

సూర్యాపేట జిల్లాలోని పులిచింతల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని, ఇప్పటివరకు జరిగిన విద్యుత్ ఉత్పత్తి వివరాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం యూనిట్ కంట్రోల్ రూమ్‌ను స్వయంగా పరిశీలించిన డిప్యూటీ సీఎం, ప్రాజెక్టు నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి తీరుపై అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగి సరికొత్త రికార్డులను తాకుతోందని తెలిపారు. గతంలో ఇదే సమయంలో రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ (పీక్ డిమాండ్) 15,000 మెగావాట్లుగా ఉండగా, ప్రస్తుతం అది ఏకంగా 20,000 మెగావాట్లకు చేరుకుందని వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావం, తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా జల విద్యుత్ ఉత్పత్తి సుమారు 4,000 మెగావాట్ల మేర తగ్గిందని, పెరిగిన డిమాండ్ , తగ్గిన ఉత్పత్తిని కలిపి విద్యుత్ వ్యవస్థపై మొత్తంగా 8,000 మెగావాట్ల అదనపు భారం పడిందని వివరించారు. వ్యవస్థపై ఇంతటి భారీ భారం పడినప్పటికీ, రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా సమర్థవంతంగా నిర్వహణ సాగిస్తున్నామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా గృహ వినియోగదారులకు 24 గంటల పాటు ఎలాంటి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా విద్యుత్‌ను సమకూర్చుకుంటూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు అత్యంత సమర్థవంతంగా పనిచేస్తున్నాయని భట్టి విక్రమార్క అభినందించారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి

హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో నిర్వహించిన మహిళా సదస్సులో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 17వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు అంబర్‌పేట ప్రాంత ప్రజలంతా కులమతాలకు అతీతంగా బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని పూజిస్తూ అందరూ కలిసికట్టుగా ఆడుకునే ఈ పండుగ మన పూర్వీకుల సంస్కృతికి, మహిళా శక్తికి నిలువెత్తు ప్రతీక అని కొనియాడారు. నిజాం దారుణ పాలనకు, రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ లాంటి వీరవనితలు బతుకమ్మను సాక్షిగా చేసుకునే పోరాటాలు చేశారని చారిత్రక అంశాలను గుర్తుచేశారు. నిజాం ప్రైవేట్ సైన్యం తెలంగాణ ఆడబిడ్డలపై చేసిన దౌర్జన్యాల రోజులను వివరిస్తూ, మన సంస్కృతే మన బలంగా నిలిచిందని పేర్కొన్నారు.

**అన్ని రంగాల్లోనూ ముందంజలో భారత నారీమణులు**

నేటి భారతదేశంలో మహిళలు అన్ని రంగాల్లోనూ అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ దేశ కీర్తిని నలుదిశలా చాటుతున్నారని కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సాధారణ గిరిజన కుటుంబం నుంచి వచ్చిన ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని



అలంకరించడం, తెలంగాణ కోడలు నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక మంత్రిగా దేశ రక్షణ, ఆర్థిక వ్యవస్థలను నడిపించడం మనందరికీ గర్వకారణమని చెప్పారు. విమానాలు, అంతరిక్ష నౌకలు, యుద్ధ విమానాలు నడపడంతో పాటు సరిహద్దుల్లో సైనిక బలగాల్లోనూ, బహుళజాతి కంపెనీల సారథ్యంలోనూ మహిళలే ముందంజలో ఉన్నారన్నారు. ఇటీవల జరిగిన ఆసియా క్రీడల్లో భారత్ సాధించిన మెజారిటీ పతకాలు మన ఆడబిడ్డలే సాధించి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించారని అభినందించారు.

**మహిళా సంఘాలకు కేంద్ర ప్రోత్సాహం.. డ్రగ్స్ రహిత తెలంగాణకై పిలుపు**

హైదరాబాద్ ఐటీ రంగాభివృద్ధిలోనూ మన ఆడబిడ్డలు కీలక పాత్ర పోషిస్తున్నారని, స్వయం సహాయక మహిళా సంఘాలకు (పొదుపు సంఘాలు) ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.20 లక్షల వరకు బ్యాంక్ రుణాలను అందిస్తూ స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తోందని కిషన్ రెడ్డి వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి, ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. ఇదే సమయంలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మహమ్మారి విస్తరిస్తుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పంజాబ్ తరహా పరిస్థితులు తెలంగాణకు రాకుండా ఉండాలంటే తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక నిఘా పెట్టాలని కోరారు. 2029 నాటికి భారతదేశాన్ని 'నషా ముక్త భారత్'గా మార్చాలనే ప్రధాని మోదీ సంకల్పంలో భాగంగా, నవంబర్ నెలలో హైదరాబాద్‌లో రాజకీయాలకు అతీతంగా భారీ పాదయాత్ర చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ మాదకద్రవ్యాల వ్యతిరేక పాదయాత్రలో తెలంగాణ ఆడబిడ్డలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు రద్దు..
## కొత్త స్టీల్ బ్రిడ్జికి తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్

ప్రణాళిక ప్రకారం, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ముఫఖంజా కాలేజీ వరకు ఆరు లేన్ల స్టీల్ ఎలివేటెడ్ కారిడార్ (స్టీల్ బ్రిడ్జి) నిర్మించనున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెం.1 వైపు వెళ్లేందుకు వీలుగా దీనికి ఒక ర్యాంప్‌ను కూడా అనుసంధానిస్తారు. గతంలో ఈ పనులకు సంబంధించి కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు ఇచ్చిన 'లెటర్ ఆఫ్ అవార్డు'ను ఉపసంహరించుకుని, కొత్త డిజైన్ బాధ్యతలను మేఘా ఇంజినీరింగ్‌కు అప్పగించారు. భూసేకరణ వ్యయం తగ్గడం వల రూ. 800 కోట్లు, నిర్మాణ ఖర్చు తగ్గడం వల్ల మరో రూ. 400 కోట్లు కలిపి మొత్తం రూ. 1200 కోట్లు ఆదా అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టుపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, కేబీఆర్ పార్క్ చుట్టూ గతంలో తలపెట్టిన హెచ్-సిటీ పనులను రద్దు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వన్-వే విధానం సత్ఫలితాలను ఇస్తుండటంతో దానినే శాశ్వతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల పెద్ద మొత్తంలో ప్రజాధనం ఆదా అవుతుందని, నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఆరు లేన్ల స్టీల్ బ్రిడ్జిని నిర్మించి, వచ్చే ఏడాది నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. పర్యావరణ సున్నిత ప్రాంతంలో చెట్ల నరికివేతపై కోర్టు ఆంక్షల కారణంగా పాత ప్రాజెక్టు పనుల్లో జాప్యం జరిగింది. మాదాపూర్, హైటెక్ సిటీ వైపు వెళ్లే వాహనదారులకు సిగ్నల్-ఫ్రీ ప్రయాణాన్ని కల్పిస్తూనే, పార్క్‌లోని పచ్చదనానికి కనీస నష్టం కలగకుండా ఈ సరికొత్త కారిడార్‌ను ప్రభుత్వం రూపొందించింది.

## సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్.. 100 మందికి పైగా ఏజెంట్లు అరెస్ట్!

**దక్షిణ రాష్ట్రాల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో భారీ ఆపరేషన్**

**సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు అందిస్తున్న 100 మందికి పైగా అరెస్ట్**

**ఏపీ, తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు**

**హైదరాబాద్ డాక్టర్‌ను మోసం చేసి రూ.11 కోట్లు కాజేసిన కేసులో దర్యాప్తు**

**దుబాయ్, ఇతర దేశాల్లోని నేరగాళ్లతో సంబంధాలపై అధికారుల ఆరా**



సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ముఠాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉక్కుపాదం మోపింది. గత రెండు వారాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు దక్షిణ రాష్ట్రాల్లో చేపట్టిన మెగా ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఏజెంట్లను అరెస్టు చేసింది. సైబర్ మోసగాళ్లకు 'మ్యూల్' బ్యాంకు ఖాతాలు, కేవైసీ పత్రాలు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలపై వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బ్యూరో ప్రత్యేక బృందాలు సోదాలు నిర్వహించాయి. నిందితుల నుంచి మ్యూల్ ఖాతాలకు సంబంధించిన డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా నమోదైన అనేక సైబర్ క్రైమ్ కేసులతో ఈ నెట్‌వర్క్‌కు సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ వైద్యుడిని మోసం చేసి రూ. 11 కోట్లు కాజేసిన కేసు దర్యాప్తులో ఈ అరెస్టులు కీలకంగా మారాయి. బాధితుడి నుంచి దోచుకున్న డబ్బును ఈ మ్యూల్ ఖాతాల్లోకే బదిలీ చేసినట్లు అధికారులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారందరినీ ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ మోసాల వెనుక దుబాయ్, ఇతర దేశాల్లోని సైబర్ నేరగాళ్ల హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆన్‌లైన్ మోసాల ద్వారా సంపాదించిన డబ్బును దాచిపెట్టడానికి, తరలించడానికి సైబర్ నేరగాళ్లు ఈ మ్యూల్ ఖాతాలను ఉపయోగిస్తుంటారు. ఫిషింగ్, పెట్టుబడి మోసాల ద్వారా కొల్లగొట్టిన డబ్బును అసలు సూత్రధారులెవరో తెలియకుండా చేసేందుకు ఈ ఖాతాలు మాధ్యమంగా పనిచేస్తాయి. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసి, ప్రధాన నిందితులను గుర్తించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## హోర్ముజ్‌లో నౌకపై దాడి.. 11 మంది భారతీయ నావికులకు గాయాలు

హోర్ముజ్ జలసంధిలో మరోసారి భారతీయ నావికులు ఉన్న నౌకపై దాడి జరిగింది. పనామా జెండా కలిగిన ఎంటీ ఆన్ పీస్ నౌకపై మంగళవారం ఒక ప్రొజెక్టైల్‌తో దాడి జరిగింది. ఈ దాడిలో గాయపడిన 12 మంది సిబ్బందిలో 11 మంది భారతీయులే ఉన్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒమన్ తీరానికి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గాయపడిన నావికుల్ని ఒమన్ అధికారుల సహాయంతో నౌక నుంచి తరలించి ఖసబ్ ప్రాంతంలోని ఆస్పత్రికి తరలించారు. నౌకలో 17 మంది భారతీయులతో సహా మొత్తం 19 మంది సిబ్బంది ఉన్నారు. వాణిజ్య నౌకపై జరిగిన దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. భారతీయ నావికుల్ని తరలించడానికి సహకరించిన ఒమన్ అధికారులకు విదేశాంగ మంత్రిత్వ శాఖ థాంక్స్ తెలిపింది. హోర్ముజ్ ప్రాంతంలో వాణిజ్య నౌకలు, పౌర మౌలిక సదుపాయాలపై కొనసాగుతున్న దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని భారత్ పేర్కొంది. అంతర్జాతీయ జలాల్లో నౌక ప్రయాణాలు, వాణిజ్య కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు ఈ దాడుల్ని తక్షణమే నిలిపేయాలని పిలుపునిచ్చింది. హోర్ముజ్ జలసంధి చుట్టుపక్కల ప్రాంతాల్లో వాణిజ్య నౌకలపై ఇటీవల కాలంలో దాడులు పెరిగాయి. అక్టోబర్ మొదటి వారంలోనే 7 ట్యాంకర్లు దాడులకు గురయ్యాయి. ఇరాన్-అమెరికా శాంతి చర్చలు విఫలమైన తర్వాత, అమెరికా జలసంధిని దిగ్బంధించిన నేపథ్యంలో నౌకలపై దాడులు పెరిగాయి.

## సీఎం, డిప్యూటీ సీఎం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్..

అనంతరం ముగ్గురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కూటమి పక్షాలు కలిసికట్టుగా పనిచేయాలని ఈ భేటీలో నిర్ణయించినట్లు సమాచారం. శాతం లెక్కలతో సంబంధం లేకుండా క్షేత్రస్థాయిలో ఏ పార్టీకి బలం ఉంటే వారికే సీట్లు కేటాయించాలనే అంశంపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. వైసీపీకి ఒక్క స్థానం కూడా దక్కకుండా చేయాలనే పట్టుదలతో కూటమి నేతలు ఉన్నట్లు స్పష్టమవుతోంది. తొలి దశలో జరగనున్న నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికలపై ఈ చర్చలు కేంద్రీకృతమయ్యాయి. రాబోయే శుక్రవారం సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ విచారణకు రానున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఏ క్షణంలోనైనా స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని నేతలు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి కమిటీల ఏర్పాటు ద్వారా సమన్వయంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు.

# భారత వాయుసేన నూతన అధిపతిగా అశుతోష్ దీక్షిత్

భారత వైమానిక దళం (ఐఏఎఫ్) నూతన అధిపతిగా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ స్థానంలో బాధ్యతలు చేపట్టనున్నారు. దీనితో ఆయన భారత వాయుసేనకు 29వ అధిపతిగా నిలవనున్నారు. నైపుణ్యం కలిగిన ఫైటర్ పైలట్ అయిన అశుతోష్ దీక్షిత్‌కు 3,500 గంటలకు పైగా యుద్ధ విమానాలను నడిపిన అపార అనుభవం ఉంది. ఆయన 1986 డిసెంబర్ 6న ఐఏఎఫ్ ఫైటర్ విభాగంలో కమిషన్ పొందారు. తన సుదీర్ఘ వృత్తి జీవితంలో మిరాజ్-2000, మిగ్ వేరియంట్లు, జాగ్వార్, కిరణ్, హాక్, తేజస్ వంటి అనేక రకాల యుద్ధ



విమానాలను నడిపారు. ఆయన క్వాలిఫైడ్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా, ఎక్స్‌పెరిమెంటల్ టెస్ట్ పైలట్‌గా కూడా సేవలందించారు. వైస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు, ఆయన చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా, సెంట్రల్ ఎయిర్ కమాండ్ చీఫ్‌గా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆపరేషన్ సఫేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్ వంటి పలు కీలక సైనిక చర్యల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా పరమ విశిష్ట సేవా పతకం (2026), అతి విశిష్ట సేవా పతకం (2023) వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. ప్రస్తుతం భారత వాయుసేన ఆధునికీకరణ, యుద్ధ విమానాల సంఖ్య పెంపు దిశగా అడుగులు వేస్తోంది. ఈ తరుణంలో ఎయిర్ డిఫెన్స్, మానవరహిత యుద్ధ సామర్థ్యాల పెంపుదల, త్రివిధ దళాల మధ్య సమన్వయం వంటి అంశాలు ఆయన ముందున్న ప్రధాన సవాళ్లు. త్రివిధ దళాల్లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉన్న దీక్షిత్ నియామకం, ఈ లక్ష్యాల సాధనకు ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# సైబర్ నేరాల ఉచ్చు.. తెలంగాణకు పెరుగుతున్న ముప్పు

సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ నేరాల స్వరూపం కూడా మారుతోంది. ఒకప్పుడు దొంగతనం, మోసం, దోపిడీ వంటి నేరాలు భౌతికంగా జరిగేవి. ఇప్పుడు ఇంట్లో కూర్చొనే ఒకరి బ్యాంకు ఖాతాను ఖాళీ చేయగలుగుతున్నారు. ఒక ఫోన్ కాల్, ఒక సందేశం, ఒక నకిలీ లింక్.. చాలు. జీవితకాలం పొదుపు చేసిన డబ్బు క్షణాల్లో మాయమవుతోంది. తెలంగాణలో పెరుగుతున్న సైబర్ నేరాలు వ్యక్తులకే కాదు.. ఆర్థిక వ్యవస్థకు, సంస్థలకు, ప్రభుత్వ వ్యవస్థలకు కూడా తీవ్ర సవాలుగా మారుతున్నాయి.

సాంకేతికత మన జీవన విధానాన్ని పూర్తిగా మార్చేసింది. బ్యాంకింగ్ నుంచి కొనుగోళ్ల వరకు, విద్య నుంచి వైద్యం వరకు, ఉద్యోగాల నుంచి ప్రభుత్వ సేవల వరకు దాదాపు ప్రతిదీ డిజిటల్ రూపం సంతరించుకుంది. నగదు చేతిలో ఉంచుకోవాల్సిన అవసరం తగ్గింది. మొబైల్ ఫోన్ ఒక చిన్న బ్యాంకుగా మారింది. గుర్తింపు పత్రాలు, వ్యక్తిగత ఫొటోలు, బ్యాంకు వివరాలు, కార్యాలయ సమాచారం, కుటుంబ సభ్యుల వివరాలు.. అన్నీ ఒకే పరికరంలో ఉంటున్నాయి.

ఈ మార్పు ప్రజల జీవితాలను సులభతరం చేసినంతగా నేరగాళ్లకు కూడా కొత్త అవకాశాలను తెరిచింది. నేరస్థుడు బాధితుడి ఎదుట నిలబడాల్సిన అవసరం లేకుండా పోయింది. దేశ సరిహద్దులు దాటాల్సిన అవసరం లేదు. నకిలీ గుర్తింపుతో, ఇతరుల పేర్లతో, మారుపేర్లతో ఎక్కడో కూర్చొని వేలాది మందిని లక్ష్యంగా చేసుకోవచ్చు. అందుకే సైబర్ నేరాలు సంప్రదాయ నేరాల కంటే మరింత సంక్లిష్టంగా మారుతున్నాయి.

సైబర్ నేరం అంటే కేవలం బ్యాంకు ఖాతా నుంచి డబ్బు దొంగిలించడం మాత్రమే కాదు. నకిలీ ఉద్యోగాల పేరుతో మోసం, పెట్టుబడుల పేరుతో మభ్యపెట్టడం, రుణాల పేరుతో వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడం, నకిలీ పోలీసు లేదా ప్రభుత్వ అధికారుల పేరుతో బెదిరించడం, సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఖాతాలు సృష్టించడం, వ్యక్తిగత చిత్రాలను దుర్వినియోగం చేయడం, గుర్తింపు దోపిడీ, మోసపూరిత కొనుగోళ్లు.. ఇలా నేరాల జాబితా విస్తరిస్తూనే ఉంది. ఇటీవలి కాలంలో 'డిజిటల్ అరెస్టు' పేరుతో జరుగుతున్న మోసాలు ప్రజల్లో భయాన్ని పెంచుతున్నాయి. పోలీసు, న్యాయస్థానం, దర్యాప్తు సంస్థల పేర్లు ఉపయోగించి బాధితులను భయపెట్టి డబ్బులు బదిలీ చేయిస్తున్నారు. బాధితుడి మీద కేసు ఉందని, అక్రమ లావాదేవీలకు సంబంధం ఉందని, గుర్తింపు పత్రాలు నేరాల్లో ఉపయోగించారని చెబుతూ గంటల తరబడి వీడియో కాల్‌లో ఉంచి మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారు. ఇలాంటి మోసాల్లో సాంకేతికత కంటే మానసిక వ్యూహమే ప్రధాన ఆయుధంగా మారుతోంది. బాధితుడి భయాన్ని, తొందరపాటును, అధికారులపై ఉన్న గౌరవాన్ని నేరస్థులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు.

హైదరాబాద్ దేశంలోని ప్రముఖ సమాచార సాంకేతిక కేంద్రాల్లో ఒకటి. భారీ సంఖ్యలో సాఫ్ట్‌వేర్ సంస్థలు, ఆర్థిక సంస్థలు, కొత్త వ్యాపారాలు, డిజిటల్ సేవలు ఇక్కడ ఉన్నాయి. నగరంతో పాటు తెలంగాణలోని పట్టణాలు, గ్రామాల్లోనూ స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ వినియోగం వేగంగా పెరిగింది. డిజిటల్ లావాదేవీలు పెరగడం అభివృద్ధికి సూచిక. అయితే అదే సమయంలో డిజిటల్ భద్రతపై అవగాహన పెరగకపోతే అది ప్రమాదానికి కారణమవుతుంది.

ముఖ్యంగా వృద్ధులు, గ్రామీణ ప్రాంత ప్రజలు, కొత్తగా డిజిటల్ బ్యాంకింగ్ ఉపయోగిస్తున్నవారు, ఆన్‌లైన్ ఉద్యోగాలు లేదా పెట్టుబడి అవకాశాల కోసం చూస్తున్న యువత నేరగాళ్ల లక్ష్యంగా మారే అవకాశం ఎక్కువ. అయితే సైబర్ నేరాలకు చదువు, వయసు, ఉద్యోగం, ఆర్థిక స్థాయి అనే తేడా లేదని ఇప్పటికే అనేక ఘటనలు నిరూపిస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారు కూడా మోసపోతున్నారు. కారణం ఒక్కటే. నేరగాళ్లు ఇప్పుడు సాంకేతిక లోపాలను మాత్రమే కాకుండా మానవ బలహీనతలను లక్ష్యంగా చేసుకుంటున్నారు.

సైబర్ నేరాల్లో ఎక్కువగా కనిపించే ఒక సాధారణ వ్యూహం 'తక్షణ నిర్ణయం తీసుకోండి' అనే ఒత్తిడి. మీ ఖాతా నిలిపివేస్తాం, మీ పేరు మీద కేసు ఉంది, మీ కార్డు రద్దవుతుంది, మీ కుటుంబ సభ్యుడికి ప్రమాదం జరిగింది, మీ ఉద్యోగం పోతుంది, మీ పెట్టుబడిపై భారీ లాభం వస్తుంది.. ఇలా ఏదో ఒక అత్యవసర పరిస్థితిని సృష్టిస్తారు. ఇక్కడే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నిజమైన ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, పోలీసులు లేదా ఇతర అధికారిక సంస్థలు బెదిరింపులతో వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, రహస్య సంకేతాలు లేదా డబ్బు బదిలీ చేయాలని సాధారణంగా కోరవు. అనుమానం వచ్చినప్పుడు ఫోన్ సంభాషణను వెంటనే నిలిపివేసి సంబంధిత సంస్థను అధికారిక మార్గంలో సంప్రదించాలి.

ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు, సందేశాల ద్వారా పెట్టుబడులపై భారీ లాభాల హామీలు ఇస్తున్నారు. మొదట చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టించి కొంత లాభం చూపిస్తారు. బాధితుడికి నమ్మకం కలిగిన తర్వాత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టేలా చేస్తారు. చివరకు మొత్తం డబ్బు మాయమవుతుంది. కొంతమంది బాధితులు నష్టపోయిన విషయం కుటుంబ సభ్యులకు చెప్పడానికి కూడా భయపడుతున్నారు. పరువు పోతుందనే ఆందోళనతో ఫిర్యాదు చేయరు. ఇది నేరగాళ్లకు మరింత అవకాశం కల్పిస్తుంది. సైబర్ మోసంలో డబ్బు పోయిన వెంటనే 'ఇక తిరిగి రాదు' అని నిరాశ చెందడం కూడా తప్పు. వీలైనంత త్వరగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం, బ్యాంకుకు సమాచారం ఇవ్వడం, లావాదేవీ వివరాలను భద్రపరచడం వంటి చర్యలు తీసుకోవాలి. సమయం గడిచేకొద్దీ డబ్బును అనుసరించడం, ఖాతాలను నిలిపివేయడం మరింత కష్టమవుతుంది.

సైబర్ నేరాల బాధితుల్లో యువత కూడా గణనీయమైన వర్గంగా మారుతోంది. ఉద్యోగాల కోసం వెతుకుతున్న యువతను నకిలీ సంస్థల పేరుతో సంప్రదించడం, ముందుగా నమోదు రుసుము లేదా శిక్షణ రుసుము పేరుతో డబ్బులు తీసుకోవడం వంటి మోసాలు జరుగుతున్నాయి. మరోవైపు సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారాన్ని అతిగా పంచుకోవడం కూడా ప్రమాదకరం. ఫొటోలు, కుటుంబ వివరాలు, ఉద్యోగ సమాచారం,



ప్రయాణ వివరాలు, ఫోన్ నంబర్లు వంటి సమాచారాన్ని నేరగాళ్లు సేకరించి ఇతర మోసాలకు ఉపయోగించవచ్చు. వ్యక్తిగత గోప్యత ఇప్పుడు విలాసం కాదు. అది డిజిటల్ భద్రతలో కీలకమైన భాగం.

సైబర్ నేరాల్లో మహిళలు, పిల్లలపై జరుగుతున్న వేధింపులు అత్యంత సున్నితమైన అంశం. నకిలీ ఖాతాలు, అవమానకర సందేశాలు, వ్యక్తిగత చిత్రాల దుర్వినియోగం, బెదిరింపులు, ఆన్‌లైన్ వేధింపులు వంటి ఘటనలు బాధితుల మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతాయి. పిల్లలకు మొబైల్ ఫోన్ ఇచ్చి తల్లిదండ్రులు తమ బాధ్యత ముగిసిందని భావించకూడదు. వారు ఏ వేదికలు ఉపయోగిస్తున్నారు? ఎవరితో మాట్లాడుతున్నారు? ఏ సమాచారాన్ని పంచుకుంటున్నారు? అనుమానాస్పద సందేశాలు వస్తే ఎవరిని సంప్రదించాలి? వంటి అంశాలపై తల్లిదండ్రులు పిల్లలతో బహిరంగంగా మాట్లాడాలి. భయపెట్టి ఫోన్ తీసుకోవడం లేదా ప్రతి చర్యను గమనించడం కంటే డిజిటల్ భద్రతపై నమ్మకంతో కూడిన అవగాహన కల్పించడం మంచిది.

నేరగాళ్ల పద్ధతులు మారుతున్నప్పుడు పోలీసు దర్యాప్తు సామర్థ్యం కూడా అదే వేగంతో మారాలి. సైబర్ నేరాల్లో నేరస్థుడు ఒక రాష్ట్రంలో ఉండవచ్చు. డబ్బు మరో రాష్ట్రంలోని ఖాతాకు వెళ్లవచ్చు. అక్కడి నుంచి మరొక ఖాతాకు బదిలీ కావచ్చు. చివరకు నగదు రూపంలో బయటకు వెళ్లే అవకాశం ఉంటుంది. అందువల్ల సైబర్ నేరాల దర్యాప్తుకు రాష్ట్రాల మధ్య సమన్వయం అత్యవసరం. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, టెలికాం సంస్థలు, సామాజిక మాధ్యమ వేదికలు, కేంద్ర దర్యాప్తు వ్యవస్థలు, రాష్ట్ర పోలీసు విభాగాల మధ్య వేగవంతమైన సమాచార మార్పిడి అవసరం. సాంకేతిక నిపుణులు, డిజిటల్ ఫోరెన్సిక్ నిపుణులు, ఆర్థిక లావాదేవీలను విశ్లేషించే నిపుణులు పోలీసు వ్యవస్థలో మరింతగా అందుబాటులో ఉండాలి.

సైబర్ మోసాల్లో తొలి కొన్ని గంటలు అత్యంత కీలకం. బాధితుడు ఆలస్యం చేస్తే డబ్బు అనేక ఖాతాల ద్వారా బదిలీ అయ్యే అవకాశం ఉంటుంది. అందుకే సైబర్ నేరానికి గురైన వెంటనే అధికారిక ఫిర్యాదు మార్గాలను ఉపయోగించాలి. కానీ చాలా మంది బాధితులు సిగ్గు, భయం, పరువు నష్టం వంటి కారణాలతో ఫిర్యాదు చేయరు. ఈ మౌనం నేరగాళ్లకు బలం. 'మోసపోయింది నేనే.. తప్పు నాదే' అనే భావనను బాధితులు వదులుకోవాలి. సైబర్ నేరం ఒక నేరం. బాధితుడు నిందితుడు కాదు. ఫిర్యాదు చేయడం ద్వారా తన డబ్బును కాపాడుకోవడమే కాకుండా ఇతరులు మోసపోకుండా సహాయం చేసినట్లవుతుంది.

సైబర్ మోసాల్లో బ్యాంకింగ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. అసాధారణ లావాదేవీలను గుర్తించే వ్యవస్థలు మరింత బలపడాలి. అకస్మాత్తుగా భారీ మొత్తాలు బదిలీ అవుతున్నప్పుడు అదనపు ధ్రువీకరణ చర్యలు అవసరం కావచ్చు. ఖాతా నుంచి డబ్బు వెళ్లిన తర్వాత బాధితుడు బ్యాంకును సంప్రదించినప్పుడు వేగంగా స్పందించే వ్యవస్థ ఉండాలి. కస్టమర్‌కు స్పష్టమైన సూచనలు అందించాలి. మోసపూరిత లావాదేవీలను గుర్తించి వీలైనంత త్వరగా నిలిపివేసే సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచాలి. బ్యాంకులు కేవలం లావాదేవీలు నిర్వహించే సంస్థలుగా కాకుండా డిజిటల్ భద్రతలో భాగస్వాములుగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

రహదారి భద్రతపై పిల్లలకు పాఠాలు చెప్పినట్లే డిజిటల్ భద్రతపై కూడా ప్రాథమిక అవగాహన కల్పించాలి. రహస్య సంకేతాలను ఇతరులతో పంచుకోకూడదని, అనుమానాస్పద లింకులను తెరవకూడదని, అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని పిల్లలకు చిన్న వయసులోనే నేర్పాలి. కళాశాలల్లో కూడా సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఉద్యోగం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సమయంలో ఏ సమాచారాన్ని ఇవ్వాలి? నకిలీ ఉద్యోగ ప్రకటనలను ఎలా గుర్తించాలి? సామాజిక మాధ్యమాల్లో గోప్యతను ఎలా కాపాడుకోవాలి? వంటి అంశాలు యువతకు ఉపయోగపడతాయి.

సైబర్ నేరాలపై ఒకసారి అవగాహన కార్యక్రమం నిర్వహించి బాధ్యత ముగిసిందని భావించకూడదు. నేరగాళ్లు ప్రతి నెల కొత్త పద్ధతులతో వస్తున్నారు. అందువల్ల ప్రజా అవగాహన కూడా నిరంతర ప్రక్రియ కావాలి. టెలివిజన్, రేడియో, పత్రికలు, సామాజిక మాధ్యమాలు, ప్రజా రవాణా వ్యవస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, విద్యాసంస్థలు.. అన్ని వేదికలను ఉపయోగించాలి. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక భాషలో సులభంగా అర్థమయ్యే ఉదాహరణలతో ప్రచారం నిర్వహించడం అవసరం. సైబర్ భద్రతను కేవలం సాంకేతిక పదాలతో వివరించడం వల్ల ప్రయోజనం ఉండదు. సామాన్యుడికి అర్థమయ్యే భాషలో చెప్పాలి.

# దుర్గం చెరువు అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్.. సీఎంసీ కీలక నిర్ణయం

**దుర్గం చెరువు అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు**

**140 ఎకరాల్లో అభివృద్ధి పనులకు సీఎంసీ స్థాయీ సంఘం ఆమోదం**

**చెరువులోకి మురుగునీటిని అరికట్టేందుకు కొనసాగుతున్న ప్రయత్నాలు**

**చింతల కుంట చెరువు పునరుద్ధరణకు రూ.21.59 కోట్లు కేటాయింపు**

**పలు అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**

హైదరాబాద్‌లోని ప్రఖ్యాత దుర్గం చెరువు సమగ్ర అభివృద్ధి, పునరుద్ధరణ కోసం ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) సిద్ధమవుతోంది. సుమారు 140 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టే ఈ ప్రతిపాదనకు సోమవారం జరిగిన సీఎంసీ స్థాయీ సంఘం సమావేశంలో ఆమోదం లభించిందని అధికారులు తెలిపారు. ఈ ఎస్పీవీ ద్వారా చెరువు అభివృద్ధి ప్రాజెక్టును ప్రత్యేకంగా చేపట్టడంతో పాటు, ఈ కార్యక్రమానికి అవసరమైన నిధుల సమీకరణ కూడా సులభతరం అవుతుందని భావిస్తున్నారు. దుర్గం చెరువులోకి మురుగునీరు చేరకుండా అరికట్టేందుకు అధికారులు కొంతకాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే చెరువు చుట్టూ నాలుగు ప్రధాన మురుగునీటి మార్గాలను గుర్తించి, వాటిని అడ్డగించి శుద్ధి చేసేందుకు చర్యలు ప్రారంభించారు. గతంలోనూ దుర్గం చెరువు చుట్టూ వాకింగ్, జాగింగ్ ట్రాక్‌లు, ఇతర ప్రజా సౌకర్యాలు కల్పించారు. తాజా నిర్ణయంతో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ఇదే సమావేశంలో మరికొన్ని కీలక ప్రతిపాదనలకు కూడా స్థాయీ సంఘం ఆమోదం తెలిపింది.



చింతల కుంట చెరువు పునరుద్ధరణ కోసం రూ.21.59 కోట్లు, కూకట్‌పల్లి జోన్‌లో బాక్స్ డ్రెయిన్ పనుల పూర్తికి రూ.5.95 కోట్లు, గజులరామారం సర్కిల్ ఆఫీస్ భవన నిర్మాణానికి రూ.5.18 కోట్లు కేటాయించారు. మున్సిపల్ సమస్యలకు సాంకేతిక పరిష్కారాల కోసం తెలంగాణ ప్రభుత్వ సంస్థ అయిన టీ-వర్క్స్‌తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ)కు కూడా ఆమోదం లభించింది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఎంసీ కమిషనర్ జి.శ్రీజన, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ మేరకు డెక్కన్ క్రానికల్ తన కథనంలో వెల్లడించింది.

## సంపాదకీయం

### చలాన్ల బకాయిలు.. క్రమశిక్షణకు సవాలే

వాహనదారుల చలాన్ల బకాయిలు రూ.925 కోట్లకు చేరడం ఆందోళన కలిగించే పరిణామం. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినందుకు విధించిన జరిమానాలను ఏళ్ల తరబడి చెల్లించకుండా వదిలేయడం కేవలం ప్రభుత్వ ఆదాయానికి సంబంధించిన అంశం కాదు. ఇది చట్టాన్ని గౌరవించే సంస్కృతి, రహదారి భద్రత, పౌర బాధ్యతలకు సంబంధించిన తీవ్రమైన ప్రశ్న. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో బకాయిల వసూళ్లకు రవాణాశాఖ కఠిన చర్యలకు సిద్ధమవుతున్న తరుణంలో, శిక్షతో పాటు అవగాహన, పారదర్శకత, సాంకేతికత, సమానత్వం కూడా ముందుకు సాగాలి.లిలి

రోడ్డు మీద వాహనం నడపడం ప్రతి పౌరుడికి ఉన్న హక్కు. అదే సమయంలో ఇతరుల ప్రాణాలకు, ఆస్తులకు హాని కలగకుండా నిబంధనలు పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత. ఈ రెండు అంశాల మధ్య సమతుల్యత ఉన్నప్పుడే రహదారి రవాణా వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. కానీ నిబంధనలు ఉల్లంఘించినా జరిమానాలు చెల్లించకుండా సంవత్సరాల తరబడి వాహనాలను నడిపే పరిస్థితి ఏర్పడితే చట్టం పట్ల భయం తగ్గుతుంది. ఒకరి నిర్లక్ష్యం మరొకరి ప్రాణానికి ముప్పుగా మారుతుంది.

తెలంగాణలో వాహనదారులపై విధించిన చలాన్లలో రూ.925 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయినట్లు వెలువడిన సమాచారం ఈ పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఇంత భారీ మొత్తంలో జరిమానాలు వసూలు కాకపోవడం వెనుక వాహనదారుల నిర్లక్ష్యంతో పాటు వ్యవస్థలోని లోపాలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉంది. జరిమానా విధించడం మాత్రమే పరిష్కారం కాదు. దాన్ని సకాలంలో వసూలు చేయగలిగే వ్యవస్థ ఉండాలి. చలానా పడిన తర్వాత దాని గురించి వాహనదారుడికి స్పష్టమైన సమాచారం అందాలి. చెల్లించేందుకు సులభమైన మార్గాలు ఉండాలి. చెల్లించకుండా తప్పించుకునే అవకాశం లేకుండా చట్టపరమైన ప్రక్రియ ఉండాలి. ట్రాఫిక్ చలాన్లను ప్రభుత్వ ఆదాయ వనరుగా చూడటం అత్యంత ప్రమాదకరమైన దృక్పథం. జరిమానా విధించాల్సిన ప్రధాన ఉద్దేశం నిబంధనలను ఉల్లంఘించే వ్యక్తిని శిక్షించడం ద్వారా భవిష్యత్తులో అలాంటి తప్పు జరగకుండా చూడటం. రహదారి భద్రతను పెంచడం. ప్రమాదాలను తగ్గించడం. వాహనదారుల్లో బాధ్యతాయుత ప్రవర్తన పెంపొందించడం.

కానీ చలాన్ల సంఖ్య పెరగడం, వాటి ద్వారా పెద్ద మొత్తంలో ఆదాయం రావడం విజయానికి కొలమానంగా మారితే అసలు ఉద్దేశమే దెబ్బతింటుంది. ఒక నగరంలో రోజూ వేలాది చలాన్లు పడుతున్నాయంటే అక్కడ నిబంధనల అమలు ఎంత బలహీనంగా ఉందో కూడా ప్రశ్నించాలి. ట్రాఫిక్ పోలీసులు ఎక్కువగా జరిమానాలు విధించడం కంటే, నిబంధనలు ఉల్లంఘించాల్సిన అవసరం లేకుండా రహదారి వ్యవస్థను రూపొందించడం ముఖ్యమైన పని. రహదారులపై స్పష్టమైన సూచికలు, సరైన రహదారి గుర్తులు, పనిచేసే ట్రాఫిక్ సిగ్నళ్లు, తగిన పార్కింగ్ సదుపాయాలు, పాదచారుల కోసం సురక్షిత మార్గాలు, ప్రజా రవాణాకు ప్రాధాన్యం వంటి అంశాలు కూడా ట్రాఫిక్ క్రమశిక్షణలో భాగమే. వాహనదారుడి తప్పును మాత్రమే చూపించి వ్యవస్థ బాధ్యతను విస్మరించడం సరికాదు.

రూ.925 కోట్ల బకాయిలు ఒక్కరోజులో ఏర్పడినవి కావు. సంవత్సరాలుగా చెల్లించని చిన్నచిన్న జరిమానాలు పేరుకుపోయి ఈ స్థాయికి చేరి ఉంటాయి. ఒకసారి చలానా పడినప్పుడు 'తర్వాత చెల్లిద్దాం' అనే నిర్లక్ష్య ధోరణి ఏర్పడితే అదే అలవాటుగా మారుతుంది. ఒక చలానా వందల రూపాయలు కావచ్చు. కానీ పదుల సంఖ్యలో చలాన్లు పేరుకుపోతే మొత్తం భారీగా మారుతుంది. ఇక్కడ మరో ప్రశ్న కూడా ఉంది. చలానా చెల్లించకుండా వాహనం ఎలా కొనసాగుతోంది? వాహనం యజమాని మీద బకాయి ఉందని తెలిసినా పునరుద్ధరణలు, బదిలీలు, ఇతర రవాణా సేవల సమయంలో దానిని ఎలా పరిగణిస్తున్నారు? నిబంధనలకు లోబడి తగిన దశలో బకాయిలను గుర్తించి వసూలు చేసే విధానం ఎందుకు సమర్థంగా పనిచేయలేదు?

ఈ ప్రశ్నలకు సమాధానాలు కేవలం వాహనదారులపైనే నెపం మోపడం ద్వారా దొరకవు. వ్యవస్థలోని లోపాలను కూడా గుర్తించి సరిచేయాలి.

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో బకాయిల వసూళ్లపై ప్రభుత్వం, రవాణాశాఖ కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చట్టాన్ని అమలు చేయడంలో కోర్టు ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం అవసరం. అయితే 'కఠిన చర్యలు' అంటే ప్రజలను ఇబ్బంది పెట్టడం కాకూడదు. చట్టబద్ధమైన, పారదర్శకమైన ప్రక్రియ ద్వారా బకాయిలను వసూలు చేయాలి. చలానా బకాయి ఉన్న ప్రతి వాహనదారుడికి ముందుగా స్పష్టమైన సమాచారం అందించడం అవసరం. ఏ వాహనానికి, ఎప్పుడు, ఏ నిబంధన ఉల్లంఘనకు చలానా విధించారో తెలియాలి. చెల్లించడానికి గడువు ఇవ్వాలి. తప్పుగా విధించిన చలానాలపై అభ్యంతరం చెప్పేందుకు అవకాశం ఉండాలి. సాంకేతిక కారణాలతో ఒకే వాహనానికి పలుమార్లు తప్పుగా చలానాలు నమోదైతే వాటిని సరిచేసే వ్యవస్థ ఉండాలి.

ప్రజలకు న్యాయమైన అవకాశం ఇచ్చిన తర్వాత కూడా చెల్లింపును నిరాకరిస్తే కఠిన చర్యలు తీసుకోవడంలో తప్పు లేదు. కానీ అందరికీ ఒకే విధమైన ప్రక్రియ ఉండాలి. ప్రభావవంతమైన వ్యక్తులకు ఒక న్యాయం, సామాన్యులకు మరో న్యాయం అన్న భావన కలగకూడదు. తెలంగాణలో ట్రాఫిక్ నిర్వహణలో సాంకేతికత వినియోగం పెరిగింది. కెమెరాల ద్వారా నిబంధనల ఉల్లంఘనలను గుర్తించడం, వాహన నంబర్ల ఆధారంగా చలానాలు నమోదు చేయడం వంటి చర్యలు పారదర్శకతకు ఉపయోగపడతాయి. అయితే సాంకేతికతను కేవలం జరిమానాలు పెంచేందుకు కాకుండా బకాయిల వసూళ్లకు కూడా సమర్థంగా వినియోగించాలి.

ఒక వాహనానికి చలానా పడిన వెంటనే యజమాని మొబైల్ ఫోన్‌కు సమాచారం వెళ్లాలి. చెల్లించకపోతే నిర్దిష్ట వ్యవధిలో మరోసారి గుర్తు చేయాలి. బకాయి ఎక్కువకాలం కొనసాగితే తదుపరి చర్యల గురించి ముందుగానే తెలియజేయాలి. మొత్తం ప్రక్రియను ఒకే డిజిటల్ వేదికలో అందుబాటులో ఉంచితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. అయితే సాంకేతికతతో పాటు డేటా భద్రత కూడా ముఖ్యం. వాహనదారుల వ్యక్తిగత సమాచారం, వాహన వివరాలు, చెల్లింపు సమాచారాన్ని రక్షించాలి. నకిలీ సందేశాలు, మోసపూరిత చలానా లింకుల నుంచి ప్రజలను కాపాడేందుకు అధికారిక సమాచార మార్గాలను స్పష్టంగా తెలియజేయాలి. చలానా చెల్లించడానికి ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండకూడదు. ఆన్‌లైన్ చెల్లింపులు, మొబైల్ ఆధారిత చెల్లింపులు, ఇతర సులభమైన మార్గాలు అందుబాటులో ఉండాలి. ఒకేసారి పెద్ద మొత్తంలో బకాయి ఉన్నవారికి చట్టపరమైన పరిమితుల్లో విడతలుగా చెల్లించే అవకాశం ఇవ్వడాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించవచ్చు. ఇది చెల్లింపును ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది. అయితే అలాంటి అవకాశం తరచూ ఇవ్వడం ద్వారా 'చెల్లించకపోతే చివరికి రాయితీ వస్తుంది' అనే భావన ఏర్పడకూడదు. గతంలో భారీ రాయితీలతో చలాన్ల పరిష్కారానికి అవకాశాలు కల్పించిన సందర్భాల్లో ప్రజల్లో ఏర్పడిన అలవాటును కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.

రాయితీలు అవసరమైతే అవి ఒకసారి మాత్రమే, స్పష్టమైన నిబంధనలతో, నిర్దిష్ట గడువులో అమలు చేయాలి. భవిష్యత్తులో బకాయిలు పేరుకుపోకుండా కఠినమైన వ్యవస్థను రూపొందించాలి. జరిమానాల వసూళ్లలో మరో ముఖ్యమైన అంశం ఆర్థిక సామర్థ్యం. నిబంధనలను ఉల్లంఘించినవారికి జరిమానా విధించడం తప్పనిసరి. కానీ భారీ మొత్తంలో బకాయి ఉన్న వ్యక్తికి ఒక్కసారిగా మొత్తం చెల్లించాలని ఒత్తిడి చేస్తే, ముఖ్యంగా రోజువారీ జీవనోపాధి కోసం వాహనం ఉపయోగించే వ్యక్తులకు అది భారంగా మారవచ్చు. ఆటో డ్రైవర్లు, చిన్న సరుకు వాహనాల యజమానులు, ద్విచక్ర వాహనాలపై ఆధారపడే కార్మికులు, చిన్న వ్యాపారులు వంటి వర్గాలకు ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చెల్లింపు సౌలభ్యం కల్పించవచ్చు. అయితే ఇది నిబంధనల ఉల్లంఘనకు మినహాయింపు కాకూడదు. చట్టం అందరికీ సమానంగా ఉండాలి. అదే సమయంలో చట్ట అమలులో మానవీయత కూడా ఉండాలి.

చలాన్ల వసూళ్లపై చర్చిస్తున్నప్పుడు అసలు లక్ష్యాన్ని మరచిపోకూడదు. రహదారి భద్రత. అతివేగం, సిగ్నల్ ఉల్లంఘన, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపడం, సీటుబెల్ట్ ధరించకపోవడం వంటి ఉల్లంఘనలు కేవలం నిబంధనలకు వ్యతిరేకం కావు. అవి ప్రాణాలను ప్రమాదంలోకి నెడతాయి. అందువల్ల చలానా పడిన ప్రతిసారీ 'ఎంత జరిమానా?' అని కాకుండా 'ఎందుకు ఈ నిబంధన ఉంది?' అనే అవగాహన కూడా కల్పించాలి. పాఠశాల స్థాయి నుంచే రహదారి భద్రతపై విద్య అందించాలి.



-గుర్రం పాపిరెడ్డి
ఎడిటర్

# సిరిసిల్లలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ర్యాలీ

**'ఓటును కాపాడండి.. దేశాన్ని కాపాడండి' నినాదాలతో హోరెత్తిన పట్టణం.**

ఎల్లారెడ్డిపేట అరుణప్రభ. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న 'ప్రజాస్వామ్య పరిరక్షణ వారోత్సవం--ఓటును కాపాడండి.. దేశాన్ని కాపాడండి' కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సిరిసిల్ల పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకు కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా తరలివెళ్లారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు ప్రాధాన్యతను చాటుతూ నినాదాలు చేశారు. గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్న అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ కార్యవర్గ సభ్యులు, రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎస్సీ, బీసీ, మైనారిటీ, మహిళా, ఎస్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల చైర్మన్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఈ ర్యాలీకి భారత కమ్యూనిస్టు పార్టీ, భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ, తెలంగాణ జన సమితి పార్టీల నాయకులు కూడా హాజరై సంఘీభావం తెలిపారు. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణపై నినాదాలు చేయడంతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది.ఈ




సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ప్రతి ఓటరు తన ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని, ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీతో సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ శ్రేణుల సందడి నెలకొంది.

# నిరుద్యోగ యువతకు ఉచిత డేటా ఇంజినీరింగ్ కోర్సు

**శ్రీ సత్యసాయి దక్షత కార్యక్రమం ఆధ్వర్యంలో శిక్షణకు అవకాశం.**



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, అక్టోబర్ 5:

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో శ్రీ సత్యసాయి దక్షత కార్యక్రమం ఆధ్వర్యంలో పూర్తిగా ఉచితంగా డేటా ఇంజినీరింగ్ కోర్సును అందిస్తున్నట్లు బొప్పాపూర్ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ భుజంకార్ శ్రీనివాస్, సభ్యుడు కొండ రమేష్ గౌడ్ తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా ఇంజినీరింగ్ రంగంలో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన సాంకేతిక, వృత్తి నైపుణ్యాలను పట్టభద్రులకు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వారు పేర్కొన్నారు.

### 2022--2026 మధ్య ఉత్తీర్ణులకు అవకాశం

2022 నుంచి 2026 మధ్య ఎంఎస్సీ, బీటెక్, ఎంటెక్, ఎంసీఏ కోర్సులు పూర్తి చేసిన పట్టభద్రులు ఈ ఉచిత శిక్షణకు అర్హులని భుజంకార్ శ్రీనివాస్, కొండ రమేష్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ సమీపంలో తరగతులు పూర్తిగా ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించనున్నట్లు చెప్పారు.

### 90 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ

మూడు దశాబ్దాల బోధనా అనుభవం కలిగిన అధ్యాపకుల ఆధ్వర్యంలో 90 రోజుల పాటు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఇందులో ప్రాథమిక, అధునాతన పైథాన్, ఎస్క్యూఎల్‌తో పాటు కృత్రిమ మేధస్సు సాధనాల వినియోగం, డేటా ఇంజినీరింగ్‌పై ప్రత్యేక శిక్షణ అందిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా సాఫ్ట్ స్కిల్స్, వృత్తి మార్గదర్శనం, ఉద్యోగ ఇంటర్వ్యూలకు సన్నద్ధత వంటి అంశాలపై కూడా శిక్షణ ఇస్తారని తెలిపారు.



### శిక్షణ అనంతరం ఉద్యోగ నియామక సహాయం

కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక సహాయం కూడా అందిస్తారని కన్వీనర్ భుజంకార్ శ్రీనివాస్, సభ్యుడు కొండ రమేష్ గౌడ్ తెలిపారు. గత బ్యాచ్‌లో 350 మందికి పైగా పట్టభద్రులు శిక్షణ పొందగా, వారిలో 100 మందికి పైగా ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు.

### యువత సద్వినియోగం చేసుకోవాలి

కోర్సు పూర్తిగా ఉచితమని, అర్హత కలిగిన నిరుద్యోగ పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భుజంకార్ శ్రీనివాస్, కొండ రమేష్ గౌడ్ కోరారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఞఞఞ.ఝఎంప్త్ఝ.ఖఆ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, మరిన్ని వివరాలకు 9052372023 నంబరుకు ఫోన్ చేయవచ్చని తెలిపారు.తెలంగాణ యువతలో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి, పరిశ్రమల్లో ఉన్న నైపుణ్యాల కొరతను తగ్గించడంతో పాటు నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శ్రీ సత్యసాయి దక్షత కార్యక్రమం దోహదపడుతుందని బొప్పాపూర్ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ భుజంకార్ శ్రీనివాస్, సభ్యుడు కొండ రమేష్ గౌడ్ తెలిపారు.

# ఎంఎస్ఎఫ్ జాతీయ సదస్సుకు ఎల్లారెడ్డిపేట నుంచి తరలిన విద్యార్థులు.

ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, అక్టోబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నుంచి ఎంఎస్ఎఫ్ (మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్), ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల విద్యార్థులు, నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న మాదిగ విద్యార్థుల జాతీయ ప్రతినిధుల సదస్సుకు తరలివెళ్లారు.విద్యార్థుల విద్య, సామాజిక, రాజకీయ సమస్యలపై సదస్సులో విస్తృతంగా చర్చించడంతోపాటు, భవిష్యత్తులో విద్యార్థుల హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు నాయకులు తెలిపారు. విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలు, ఉన్నత విద్యలో అవకాశాలు, సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కుల సాధన తదితర అంశాలపై సదస్సులో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.ఈ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్న నేపథ్యంలో ఎల్లారెడ్డిపేట మండలం నుంచి విద్యార్థులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.సదస్సుకు తరలివెళ్లిన వారిలో ఎమ్మెస్పీ నాయకులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మునిగే ఎల్లం, మాదిగ ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు అందే సామ్యూల్ మాదిగతో పాటు ఎంఎస్ఎఫ్ విద్యార్థులు జ్యోతి మాదిగ, భారతి మాదిగ, శిరీష మాదిగ, సన్నీ మాదిగ, అందే దేవరాజ్ మాదిగ తదితరులు ఉన్నారు.విద్యార్థుల సమస్యలను జాతీయ స్థాయిలో చర్చకు తీసుకెళ్లి, వారి హక్కుల పరిరక్షణకు భవిష్యత్తులో



మరింత బలమైన కార్యాచరణ రూపొందించేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని నాయకులు తెలిపారు.

# రహదారా..! డంప్‌యార్డా..?

**గొల్లపల్లి--బొప్పాపూర్ సరిహద్దు రహదారి చెత్తకుప్పలతో అధ్వానంగా**

**దుర్గంధంతో పరిసర ప్రజల అవస్థలు.. వైరల్ జ్వరాలు ప్రబలే ప్రమాదం**

**చెత్త వేసే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, అక్టోబర్ 6:

ఈ రహదారిపై ప్రయాణించాలంటే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. రహదారా..? లేక డంప్‌యార్డా..? అన్నట్టుగా మారింది గొల్లపల్లి--బొప్పాపూర్ గ్రామాల సరిహద్దు రహదారి. రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున చెత్తాచెదారం పేరుకుపోవడంతో పరిసర ప్రాంతమంతా దుర్గంధభరితంగా మారింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వారితో పాటు సమీప ఇళ్లలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చెత్త కుప్పల కారణంగా దోమలు, ఈగలు విపరీతంగా పెరుగుతున్నాయని, పరిసరాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో వైరల్ జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము అనారోగ్యానికి గురై మంచం పడితే తమ బాధ్యత ఎవరిదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### హెచ్చరికలు బేఖాతర్..

రోడ్డుకు ఇరువైపులా చెత్త వేయవద్దని ఇరు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పలుమార్లు హెచ్చరిస్తున్నప్పటికీ కొందరిలో మాత్రం మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో ఇళ్లలోని చెత్తను తీసుకొచ్చి రహదారి పక్కన పడేస్తుండటంతో సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోందని చెబుతున్నారు.



### సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

చెత్త వేస్తున్న వారిని గుర్తించేందుకు రహదారి వెంట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పరిసర ఇళ్ల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కెమెరాల ద్వారా చెత్త వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వారి ఇళ్లకు సంబంధించిన నల్లా కనెక్షన్లు తొలగించి, ఇళ్ల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.గ్రామాల్లో పారిశుధ్యంపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి గొల్లపల్లి--బొప్పాపూర్ సరిహద్దు రహదారిపై పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, భవిష్యత్తులో మళ్లీ చెత్త వేయకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మంత్రులను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది

కుత్బుల్లాపూర్ లో గృహ సముదాయ భవనాల శంకుస్థాపనకు విచ్చేసిన రెవిన్యూ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ మినిస్టర్ దుద్దిల శ్రీధర్ బాబులను ప్రతినిధి బృందం కలిసింది. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఈ సందర్భంగా ప్రతినిధి బృందం మంత్రులను కోరింది. ఇందుకు మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను పరిష్కరించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. కచ్చితంగా జర్నలిస్టులకు తమ ప్రభుత్వం లో న్యాయం జరుగుతుందని హామీని ఇచ్చారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, కార్యదర్శి మల్లేష్, శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి లతోపాటు పలువురు జర్నలిస్టు పాల్గొన్నారు.



# రష్యాలో ఉద్యోగం పేరుతో మోసం.. యుద్ధంలోకి బలవంతంగా!

**నారాయణపూర్‌కు చెందిన దొమ్మాటి కిషన్‌ను స్వదేశానికి రప్పించేందుకు బండి సంజయ్ చొరవ**



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ:రష్యాలో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి తీసుకెళ్లి, అక్కడ బలవంతంగా సైన్యంలో చేర్పించి ఉక్రెయిన్ సరిహద్దుల్లో జరుగుతున్న యుద్ధంలోకి పంపిన నారాయణపూర్ గ్రామానికి చెందిన దొమ్మాటి కిషన్ వ్యవహారం కుటుంబ సభ్యుల ద్వారా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి వెళ్లింది. తమ కుటుంబ సభ్యుడిని ఎలాగైనా సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని కిషన్ కుటుంబ సభ్యులు కేంద్ర మంత్రిని కోరారు. కిషన్‌కు రష్యాలో మంచి ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి తీసుకెళ్లిన అనంతరం అక్కడి సైన్యంలో బలవంతంగా చేర్పించినట్లు కుటుంబ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించినట్లు తెలిపారు. ప్రస్తుతం కిషన్‌ను ఉక్రెయిన్ సరిహద్దు ప్రాంతంలో యుద్ధానికి పంపినట్లు కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ కుమారుడి ప్రాణాలకు ముప్పు ఉందని, వెంటనే రష్యా నుంచి స్వదేశానికి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యుల ఆవేదనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే స్పందించినట్లు సమాచారం. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, దొమ్మాటి కిషన్‌ను సురక్షితంగా భారత్‌కు తిరిగి తీసుకురా వడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. కిషన్‌ను స్వదేశానికి రప్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తుందని కుటుంబ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబ సభ్యుడిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి చొరవ చూపుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# అనారోగ్యంతో జర్నలిస్టు మృతి

**కుటుంబానికి తోటి జర్నలిస్టుల ఆర్థిక సాయం**



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ. గంభీరావుపేట మండలం కోలమద్ది గ్రామానికి చెందిన జర్నలిస్టు ఏడబోయిన నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తోటి జర్నలిస్టులు మానవతా దృక్పథంతో స్పందించారు.నారాయణ కుటుంబానికి అండగా నిలిచేందుకు మండలంలోని టీయూ డబ్ల్యూజే--ఐజేయూ జర్నలిస్టులు తమ వంతు సహాయాన్ని అందించారు. మండల జర్నలిస్టు లంతా కలిసి సేకరించిన రూ.10 వేల నగదును మృతుడి భార్య సరితకు అందజేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, జర్నలిస్టు కుటుంబానికి ఆపద సమయంలో తోటి జర్నలిస్టులు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. నారాయణ కుటుంబానికి తమవంతు సహాయాన్ని అందించామని, భవిష్యత్తులోనూ అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐజేయూ మండల అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్, జర్నలిస్టు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ లేకపోతే ఏంటి.. నేనే డ్రైవర్!

**గ్రామ పాలనకే పరిమితం కాకుండా చెత్త ట్రాక్టర్ నడిపిన సర్పంచ్**

**పారిశుధ్యం కోసం బాధ్యతను భుజాన వేసుకున్న అగ్రహారం సర్పంచ్ మామిండ్ల కిషన్**



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ: సర్పంచ్ అంటే గ్రామ పాలన చూసే ప్రజాప్రతినిధి మాత్రమే కాదు.. అవసరమైతే ప్రజల ఆరోగ్యం కోసం స్వయంగా రంగంలోకి దిగే నాయకుడని అగ్రహారం సర్పంచ్ మామిండ్ల కిషన్ నిరూపించారు. చెత్త సేకరణ వాహనం నడిపే సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలకు ఆటంకం కలగకుండా ఆయన స్వయంగా చెత్త ట్రాక్టర్ స్టీరింగ్ పట్టారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామంలో చెత్త సేకరణ వాహనం డ్రైవర్ అందుబాటులో లేకపోవడంతో చెత్త సేకరణకు అంతరాయం ఏర్పడే పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామంలో చెత్త పేరుకుపోయి ప్రజలకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో సర్పంచ్ మామిండ్ల కిషన్ వెంటనే స్పందించారు.సర్పంచ్‌గా గ్రామ పాలన చేయడమే కాదు.. అవసరమైతే చెత్త ట్రాక్టర్ డ్రైవర్ అవతారం కూడా ఎత్తారు. స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో తిరిగి చెత్తను సేకరించారు. దీంతో గ్రామ పారిశుధ్య కార్యక్రమాలు యథావిధిగా కొనసాగాయి.ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడటమే తన బాధ్యత అన్నట్లుగా సర్పంచ్ స్వయంగా చెత్త ట్రాక్టర్ నడిపి చెత్తను తరలించడంపై గ్రామస్థులు అభినందనలు వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా.. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిష్కరించేందుకు ముందుకు రావాలని, అగ్రహారం సర్పంచ్ చర్య అందుకు నిదర్శనమని పలువురు పేర్కొన్నారు."పదవి కోసం కాదు.. ప్రజల కోసం" అన్నట్టుగా సర్పంచ్ కిషన్ చూపిన చొరవ గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామ పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం విషయంలో చిన్న సమస్య వచ్చినా స్వయంగా రంగంలోకి దిగడం అభినందనీయమని గ్రామస్థులు తెలిపారు.




# బ్రోచర్ విడుదల

గూడూరు – (అరుణ ప్రభ న్యూస్ ): స్థానిక శ్రీ విష్ణు మోటార్స్ యమహా షోరూమ్‌లో 'దసరా–దీపావళి ధమాకా ఆఫర్ల' బ్రోచర్‌ను ,ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండుగ వేళ కస్టమర్లకు ఇటువంటి ఆకర్షణీయమైన ఆఫర్లు అందించడం అభినందనీయమని, పట్టణ మరియు చుట్టుపక్కల గ్రామీణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. షోరూమ్ అధినేత యమహా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, బండి కొనుగోలు చేసిన ప్రతీ ఒక్కరికీ స్పాట్ గిఫ్ట్‌గా కిడ్స్ సైకిల్, డిన్నర్ సెట్ లేదా చీరాల బీచ్‌లో వన్–డే అకామడేషన్ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతీ వారం 'స్మార్ట్ టీవీ' మరియు దీపావళి మెగా డ్రాలో 'రూ.లక్ష రూపాయల బహుమతి' గెలుచుకోవచ్చని వెల్లడించారు. ఈ ఆఫర్లను గూడూరు, ఒంగోలు,శ్రీ విష్ణు మోటార్స్ శాఖలలో ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సేవే సంకల్పం.. ప్రజాసేవే లక్ష్యం

## అంగన్‌వాడీ సిబ్బందికి బీజేపీ నేతల సన్మానం



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, అక్టోబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్య నగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అంగన్ మిలన్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పూర్ణిమ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంరక్షణ, పోషణతో పాటు సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను రెడ్డబోయిన గోపి చిరు సన్మానంతో సత్కరించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు అరటి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు భీమనపల్లి శోభ, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, పట్టణ నాయకుడు మోర శ్రీహరి, 33వ వార్డు కౌన్సిలర్ కొండ వర్షిణి, 38వ వార్డు ఇన్‌చార్జి మోర శ్రీలతతో పాటు మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

### ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి మరో ముందడుగు!

### ఎల్‌బీనగర్‌లోని ఆర్టీసీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది



ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ శ్రీ మల్‌రెడ్డి రాంరెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు.తెలంగాణ ప్రజలకు మరింత సులభమైన, పారదర్శకమైన రేషన్ సేవలు అందించాలనే లక్ష్యంతో సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని తీసుకువచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని సీఎం రేవంత్ రెడ్డి గారు 2026 ఆగస్టు 15న అధికారికంగా ప్రారంభించారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్ సేవలు మరింత సులభంగా అందడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. పేదల సంక్షేమం, ప్రజల ఆత్మగౌరవం, ప్రతి కుటుంబానికి భరోసా అనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా...ప్రతి కుటుంబానికి భరోసాగా...ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వం.ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం ఫావీజ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి గారు, మెగావత్ గణేష్ నాయక్ గారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి గారు, మైనారిటీ సీనియర్ నాయకులు జానిమియా గారు, కాంగ్రెస్ నాయకులు షరీఫ్ గారు, అజయ్ గారు, కాలనీ వాసులు పెంటా రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి లో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వండి

**ఎల్ నినో, వర్షాభావ పరిస్థితుల్లో**

**బోర్లు, బావులు కింద నిత్య ఆదాయం ఇచ్చవి సాగుచేయాలి**

**ఆయిల్ పామ్, నిమ్మగడ్డి, కూరగాయలు, మల్బరీ, ఉల్లి, మునగ,**

**పండ్లు, పూలు, మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి**




అరుణప్రభ మహబూబాబాద్, అక్టోబర్.06 : స్వయం సహాయక సంఘాల ద్వారా "పంట మార్పిడి" చేసి ప్రతీ మండలంలో అన్ని రకాల కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు, పూల తోటలు, మల్బరీ, చిరు ధాన్యాలు, అపరాలు, నూనె గింజలు వంటి పలు పంటలతో పాటు నూతన పంటలైన ఔషధ మరియు సుగంధ తైల పంటలు కొబ్బరి, కోకో, అవకాడో పంటల సాగుతో అధిక ఆదాయం. అవసరానికి తగ్గట్టుగా పంటలు సాగు చేయాలి.పంట మార్పిడి నీ పాటించాలి ప్రతి గ్రామంలో బోర్లు బావులు కింద 50 ఎకరాలలో ఆదాయం ఇచ్చే మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్, కూరగాయలు పండ్లు పూలు, మల్బరీ, ఉల్లి, నూనె గింజలు, చిరుధాన్యాలు,మొదలైనవి సాగు చేయాలి. సేంద్రియ పద్ధతులు, ప్రకృతి సేద్యం చేయాలి. స్వయం సహాయ సంఘాల ద్వారా కూరగాయల పందిర్లు,కూరగాయల సాగు కు రాయితీలు తక్కువ నీరు, ఆధునిక పద్దతులైన ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ట్రెల్లిస్, పందిరి సాగు, సేంద్రీయ సాగు వంటి పద్ధతులను పాటించాలిప్రజలు రోజు వారీగా తినే కూరగాయలను ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, మండల ఐకేపీ ఏపీఎం దుర్గారావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, ఐకెపి సంఘాల సభ్యులు, రైతులు, పాల్గొన్నారు

## ఓటర్ల హక్కులను కాపాడాలి ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి

### చైర్‌పర్సన్ జ్యోతి రమేష్ నాయక్







అరుణప్రభ 6 అక్టోబర్ మహబూబాబాద్ అర్బన్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగి స్తామని అన్నారుచైర్ పర్సన్ జ్యోతి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, ఓటర్ల హక్కులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రస్తుతం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ కొనసాగుతున్నట్లు ఎన్నికల సంఘం అధికారిక సమాచారం ధృవీకరిస్తోంది ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని జ్యోతి పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై అభ్యంతరాలు ఉన్న పక్షంలో వాటిని పారదర్శకంగా పరిశీలించి, ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు.అదేవిధంగా ఏదైతే 2023లో నరేంద్ర మోడీ అమిత్యాలు పార్లమెంటులో ఎలక్షన్ కమిషనర్ అయినటువంటి జ్ఞానేశ్వర్ కు ఒకర ప్రభుత్వ నుండి దిగిపోయిన ఏమి కాకూడదు ఇతని అరెస్టు చేయకూడదు జైల్లో వేయకూడదని వీరు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి ఈరోజు భారతదేశంలో ఉన్న పౌరులతో వారి యొక్క ఓట్లతో చెలగాటం మాడుతున్నారని ధ్వజమెత్తారుఅదేవిధంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమపై వస్తున్న "ఓటు చోరీ" ఆరోపణలపై ప్రజాక్షేత్రంలో సమాధానం చెప్పాలని, అవసరమైతే తమ పదవులకు రాజీనామా చేసి తిరిగి ప్రజల తీర్పు కోరాలని ఆమె డిమాండ్ చేశారుఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ,సిపిఎం ,సిపిఐ (ఎమ్ ఎల్ )ఎన్ డి మాస్ లైన్ ఐ ఎన్ డి కూటమి పార్టీల నాయకులు, వైస్ చైర్మన్ సుర్నపు సోమయ్య,సాదుల శ్రీనివాస్, ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, మహబూబాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ పలు వార్డుల కౌన్సిలర్లు, పట్టణ నాయకులు జిల్లా నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బిఎల్వోలు కార్యకర్తలు, ఐ ఎన్ డి కూటమి సభ్యులు తదితరులు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు...

## ఎస్ ఐ , పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్

### జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి కె. శ్రీనివాస్ రావు



అరుణప్రభ మహబూబాబాద్, అక్టోబర్.06 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సబ్-ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) మరియు పోలీస్ కానిస్టేబుల్ (పీసీ ) ఉద్యోగ నియమకాల ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ కోసం ఉమ్మడి వరంగల్ పరిధిలోని అర్హులైన ఎస్సి ఎస్టీ బి సి మరియు మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి కె. శ్రీనివాస్ రావు ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా సంచాలకులు డాక్టర్ కె. జగన్ మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ కోచింగ్‌కు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపిక స్టడీ సర్కిల్ నిబంధనలు, రిజర్వేషన్ రోస్టర్ మరియు డిగ్రీలో సాధించిన మార్కుల ఆధారంగా ఉంటుందని వివరించారుదరఖాస్తు ఫారమ్ (అప్లికేషన్ / అక్నాలెడ్జ్‌మెంట్) తో పాటు ఎస్ ఎస్ సి , ఇంటర్మీడియట్, డిగ్రీ సర్టిఫికెట్లు, బదిలీ ప్రమాణపత్రం (టీసీ ), కులం, ఆదాయం మరియు రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు మరియు ఇతర అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జతచేసి తమ దరఖాస్తులను సంబంధిత పత్రాలతో కలిపి "షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, ఆర్టీసీ కాలనీ, వడ్డేపల్లి, హనుమకొండ" వద్ద సమర్పించాలని అన్నారు.దరఖాస్తులను తేది: 06-10-2026 నుండి చివరి తేదీ: 10-10-2026 సాయంత్రం 5:00 గంటల వరకు సమర్పించవచ్చని ఇతర వివరాల కొరకు 9160606862 ఫోన్ నంబర్ ను సంప్రదించగలరని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు



## రౌడీ షీటర్లు బైండోవర్

గూడూరు – (అరుణ ప్రభ న్యూస్ ): రానున్న జెండా పండుగ , మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించే చర్యల్లో భాగంగా గూడూరు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని 10 మంది రౌడీషీటర్లను తహసీల్దార్ ఆర్.వి ప్రసాద్ సమక్షంలో హాజరుపరచి, బైండోవర్ చర్యలు చేపట్టడం జరిగింది.బైండోవర్‌లో భాగంగా, వారు ఎటువంటి నేరాలకు, గొడవలకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలకు పాల్పడరాదని స్పష్టంగా హెచ్చరించడం జరిగింది. అలాగే, బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తదుపరి నేరాలకు లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడినట్లయితే, బైండోవర్ బాండ్‌లో విధించిన షరతుల మేరకు జరిమానా/బాండ్ మొత్తాన్ని చెల్లించాల్సి రావడంతో పాటు, చట్టప్రకారం తదుపరి చర్యలు మరియు శిక్షకు గురికావాల్సి ఉంటుందని వారికి తెలియజేయడం జరిగింది.ఈ చర్యల ద్వారా రానున్న జెండా పండుగ , మున్సిపల్ ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందనీ ఒకట వ పట్టణ ఎస్. ఐ .మనోజ్ కుమార్ తెలిపారు.



## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

### - శ్రీ కృష సేవా సమితి ఫౌండర్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్

గూడూరు – (అరుణ ప్రభ న్యూస్ ): అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని శ్రీ కృష్ణా సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు . మంగళవారం గుడూరు పట్టణం లోని గమళ్ళపాలెం ప్రాంతంలో ఉన్న ఓం సాయి రాం వృద్ధాశ్రమం నందు మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో అన్న దానాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలన్నారు. సతీమణి మహేశ్వరి, హోమ్ టేకర్ కల్యాణి , తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ క్లినిక్ ప్రారంభం



గూడూరు – (అరుణ ప్రభ న్యూస్ ): గూడూరు మండలం లోని విందూరు గ్రామంలో కేంద్రప్రభుత్వం నుండి నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా 12.40 పన్నెండు లక్షల నలభైవేల రూపా యలతో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ ను రాష్ట్ర కార్యదర్శి మట్టం.శ్రావణి రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విలేజ్ క్లినిక్ లు ప్రారంభించాయన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు పి.హెచ్.సి డాక్టర్ జ్యోతి,విందూరు గ్రామ నాయకులు నాగాల పురం మస్తాన్ , పెంచలరెడ్డి,పట్టాభిరెడ్డి, లక్కు.కృష్ణారెడ్డి, కాళేశా, దుద్దా.రాఘవరెడ్డి, రాధా రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు నాయుడు, హెల్త్ సూపర్వైజర్ మస్తానయ్య , ఏ. ఎన్. ఎం లు,ఆశ వర్కర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నవీన్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు లోని ఎరుకల పాలెం ప్రాంతంలో మాజీ వార్డు మెంబర్ కట్టా తిరుపాలయ్య మృతి చెందడంతో అంత్య క్రియల కు పది వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందచేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు.



## పోషకాహారంపై పది నిమిషాల కార్యక్రమం.

ఎల్లారెడ్డిపేట అరుణప్రభ : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గొల్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం "పోషకాహారంపై పది నిమిషాలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, తల్లులకు పోషకాహారం ప్రాధాన్యత, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య సంబంధిత సేవలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం ఎంతో అవసరమని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, ఎంపీడీవో సత్తయ్య, సర్పంచ్ శరవింద్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు. గోల్లపల్లి సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సూర్యకళ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# వేములవాడ వేదికగా కవిత ఘాటు వ్యాఖ్యలు

**రైతులు, మెడికోలు, జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కవిత.**

**ప్రతి నియోజకవర్గంలో గట్టి పోటీ ఇస్తాం : కల్వకుంట్ల కవిత.**



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, అక్టోబర్ 6: వేములవాడ వేదికగా తెలంగాణ రక్షణ సేన నాయకురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. రైతులు, విద్యార్థులు, మెడికోలు, బీడీ కార్మికులు, గల్ఫ్ కార్మికులు, నేరెళ్ల బాధితులు, జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.

### రైతులకు 24 గంటల విద్యుత్ ఇవ్వాలి

నవంబర్ నెలాఖరు వరకు రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కవిత డిమాండ్ చేశారు. సిరిసిల్ల ప్రాంతంలో బోరుబావులపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ సక్రమంగా అందకపోతే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై ఎంపీ బండి సంజయ్ స్పందించి నోరు విప్పాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

### మిడ్‌మానేరు--అప్పర్‌మానేరు లింక్ పూర్తి చేయాలి

మిడ్‌మానేరు--అప్పర్‌మానేరు నర్మాల లింక్ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని కవిత డిమాండ్ చేశారు. లక్షా పది వేల ఎకరాలకు సాగునీరు అందే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. అవసరమైతే పాదయాత్రలు, సైకిల్ యాత్రలు చేపడతామని తెలిపారు.

### విద్యా, వైద్య రంగాలపై ప్రశ్నలు

సిరిసిల్లలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన ప్రయోగశాలలు లేవని కవిత ఆరోపించారు. ప్రయోగాల కోసం విద్యార్థులు జగిత్యాల వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.

సిరిసిల్ల మెడికల్ కళాశాల, వసతి గృహాల్లో మౌలిక వసతుల కొరత ఉందని ఆమె ఆరోపించారు. ఒకే గదిలో 16 మంది వైద్య విద్యార్థులు ఉండే పరిస్థితి ఉందని, 140 మంది విద్యార్థినులకు ఒకే నీటి శుద్ధి పరికరం ఉండటం ఏమిటని ప్రశ్నించారు. మెడికోలకు బస్సు సౌకర్యం లేక అర్ధరాత్రి వేళల్లో ఆటోల్లో ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల వసతి గృహ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కేటీఆర్, బండి సంజయ్ కూడా దీనిపై స్పందించాలని కోరారు.

### బీడీ కార్మికుల ఈఎస్ఐ ఆస్పత్రి ఏమైంది?

బీడీ కార్మికుల కోసం కేటాయించిన 15 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం ఏమైందని కవిత ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### సెస్‌పై విచారణ జరపాలి

సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థను ఎన్‌పీడీసీఎల్‌లో విలీనం చేయడం ద్వారా రైతులకు అన్యాయం జరిగిందని కవిత ఆరోపించారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినప్పుడు వెంటనే సేవలు అందే వ్యవస్థ దెబ్బతిన్నదని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సెస్‌లో జరిగినట్లు ఆరోపణలు వచ్చిన రూ.32 కోట్ల అవినీతిపై విచారణ ఏమైందని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు సెస్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం, కీలక పత్రాలు దగ్ధం కావడంపై కూడా సందేహాలు వ్యక్తం చేశారు. సెస్ వ్యవహారాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

### గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి

గల్ఫ్ దేశాల్లో మృతి చెందిన 112 మంది కార్మికుల కుటుంబాలకు రావాల్సిన రూ.5 లక్షల పరిహారం ఎందుకు ఇవ్వడం లేదని కవిత ప్రశ్నించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం సమగ్ర విధానం రూపొందించాలని కోరారు.

### నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలి

నేరెళ్ల బాధితులకు జరిగిన అన్యాయంపై సిరిసిల్ల ఎస్పీ శ్వేతపత్రం విడుదల చేయాలని కవిత డిమాండ్ చేశారు. బాధితులకు మూడు ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం, కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని కోరారు. బాధితుల నివేదికలు, జైలర్ నివేదిక, అప్పటి డీజీపీ రవివర్మ విచారణ నివేదికలు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. ఆధారాలు లేవని పోలీసులు చెప్పడం సరికాదని వ్యాఖ్యానించారు.

### జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

జర్నలిస్టుల అక్రిడిటేషన్ల విషయంలో కొత్త నిబంధనలు తీసుకురావడం ద్వారా వారి గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని కవిత ఆరోపించారు. ఉర్దూ మీడియా విలేకరులకు అక్రిడిటేషన్ల విషయంలో ఎందుకు వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు.వేములవాడ, సిరిసిల్ల ప్రాంతాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని కవిత హామీ ఇచ్చారు.

### వేములవాడ నుంచి పోటీపై ఇంకా నిర్ణయం లేదు

రాబోయే శాసనసభ ఎన్నికల్లో వేములవాడ నుంచి తాను పోటీ చేస్తారనే ప్రచారంపై కూడా కవిత స్పందించారు. వేములవాడ నుంచి పోటీ చేసే విషయంపై తాను గానీ, తమ పార్టీ గానీ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. అయితే వచ్చే ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలోనూ తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుందని, ప్రధాన రాజకీయ పార్టీలకు గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు.

# ఏసీబీ వలలో ఇద్దరు మహిళా అధికారులు

**ఏసీబీ వలలో ఇద్దరు మహిళా అధికారులు**

**లక్షల్లో లంచం డిమాండ్.. నగదు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ**






హైదరాబాద్:అరుణ ప్రభ.ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిపై ఏసీబీ అధికారులు చేపడుతున్న దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా హైదరాబాద్ జీహెచ్ఎంసీతో పాటు రంగారెడ్డి జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో లంచం డిమాండ్ చేసిన ఇద్దరు మహిళా అధికారులు ఏసీబీ వలలో చిక్కిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి.జీహెచ్ఎంసీలో ఓ అక్రమ నిర్మాణానికి సంబంధించి అధికారులు ఇబ్బందులు కలిగించకుండా ఉండేందుకు ఓ మహిళా అధికారిణి రూ.8 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అందులో భాగంగా రూ.4 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆమెను పట్టుకున్నట్లు సమాచారం. ఈ ఘటనతో సంబంధిత కార్యాలయంలో కలకలం రేగింది.మరోవైపు రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయంలో పనిచేస్తున్న మరో మహిళా అధికారిణి ఓ వ్యవహారంలో రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో భాగంగా రూ.లక్ష నగదు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం. గతంలో సీజ్ చేసిన ఫిజియోథెరపీ సెంటర్‌ను తిరిగి తెరవడానికి అనుమతుల విషయంలో లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత కలిగినవారు. అయితే కొందరు అధికారులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని లంచాలు డిమాండ్ చేయడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సమయంలో, అవినీతి ఆరోపణల్లో మహిళా అధికారులు కూడా చిక్కుకోవడం చర్చనీయాంశంగా మారింది.అయితే అవినీతిని మహిళా, పురుష అనే కోణంలో చూడకుండా అధికార దుర్వినియోగం, లంచాల వ్యవహారంగా చూడాల్సిన అవసరం ఉంది. లంచం తీసుకునే వ్యక్తి ఎవరైనా చట్టం ముందు సమానమేనని ఏసీబీ చర్యలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులకు గౌరవప్రదమైన వేతనాలు, వివిధ సౌకర్యాలు ఉన్నప్పటికీ కొందరు అధికారులు అక్రమ సంపాదన వైపు మొగ్గుచూపడం ఆందోళన కలిగిస్తోంది. కొద్ది మొత్తంలో లంచంతో ప్రారంభమైన అక్రమ సంపాదన చివరకు భారీ ఆస్తుల సమీకరణకు దారితీస్తోందనే విమర్శలు ఉన్నాయి.లక్షలు, కోట్ల రూపాయలు సంపాదించినా అవినీతి ఆరోపణలతో ఏసీబీకి పట్టుబడితే ఉద్యోగంతో పాటు సామాజిక గౌరవం, కుటుంబ ప్రతిష్ఠ కూడా దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది.అధికారం ప్రజలకు సేవ చేయడానికి.. అక్రమంగా సంపాదించడానికి కాదు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాల సంస్కృతికి అడ్డుకట్ట వేసేందుకు ఏసీబీ మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో లంచం డిమాండ్ చేసే అధికారులపై ప్రజలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలపై ఇండియా కూటమి

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ నిరసన మార్చ్ మరియు ధర్నా

**ఓటు హక్కును కాపాడాలని డిమాండ్**






ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ అనుసరిస్తున్న విధానాలకు, ఎస్ఐఆర్ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలకు నిరసనగా ఇండియా కూటమి, ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ నిరసన మార్చ్, ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు, కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు, వీర్లపల్లి శంకర్ గారు, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత గారు, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి గారు పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి గారు మాట్లాడుతూ.. ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాలని, ఓటర్ల జాబితా రూపకల్పనలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని డిమాండ్ చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజల ఓటు హక్కుకు ఎలాంటి విఘాతం కలగకుండా ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలి. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలిచేలా అన్ని రాజకీయ పార్టీలతో సంప్రదింపులు, స్పష్టమైన విధానాలు అవసరం.ఈ సందర్భంగా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అనుసరిస్తున్న విధానాలపై ఇండియా కూటమి నాయకులు తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ, ఆయన తన పదవికి రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సీపీఎం కార్యదర్శి బోడ సామేలు, చేవెళ్ల ఇన్‌చార్జి భీమ్ భరత్, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్, కాంగ్రెస్-ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ అక్రమాలపై వజ్రేష్ యాదవ్ సమరశంఖం

**ఎన్నికల కమిషన జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం**

**ఓటర్ల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్, అఖిలపక్షం భారీ నిరసన**

**నిరసనలో పాల్గొన్న తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు గౌడ్**




అక్టోబర్ 06, అరుణ ప్రభ : ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలను నిరసిస్తూ ఏఐసీసీ, ఇండియా కూటమి పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసనలో భాగంగా ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం లోకల్ బాడీస్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, కూటమి నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి సత్యం, సీపీఐ మాస్ లైన్ సదానందం, టీజేఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, సమాజ్వాదీ పార్టీ నాయకులు రవి కుమార్ , మల్కాజ్గిరి నియోజకవర్గం ఇంచార్జ్ రామ కాంత్ రెడ్డి, మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీరాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ పేరుతో ఒక్క అర్హుడి ఓటు హక్కును కూడా తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ అనుమతించదని. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడం, అనర్హుల పేర్లను చేర్చడం వంటి అవకతవకలకు తావులేకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలి. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో జరిగిన లోపాలను వెలుగులోకి తీసుకువచ్చి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని, ఓటర్ల హక్కులను కాపాడేందుకు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, యూత్ కాంగ్రెస్, ఓబీసీ సెల్, మైనారిటీ సెల్, ఎస్సీ సెల్, మహిళా కాంగ్రెస్, అఖిలపక్ష నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా మెగా హెల్త్ క్యాంప్

ఎల్ బి నగర్, అక్టోబర్ 7(అరుణ ప్రభ): భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాజీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవా సంకల్ప్ అభియాన్" కార్యక్రమాల్లో భాగంగా హై కోర్ట్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ , హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు మరియు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు. ప్రజల ఆరోగ్యమే దేశ ప్రగతికి పునాది అని, ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఇలాంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి, ముఖ్యంగా పేదలు, బడుగు బలహీన వర్గాలు మరియు సామాన్య ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ప్రజలకు సేవ చేయడమే నిజమైన ప్రజాసేవ అనే స్ఫూర్తితో, సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవసరమైన సహాయం మరియు సేవలు అందించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు."సేవే లక్ష్యం.. ప్రజా సంక్షేమమే ధ్యేయం.." అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, మరియు సాహెబ్ నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రేమ్ నాథ్, సీనియర్ నాయకులు, ప్రభాకర్,గోవిందా చారి, యాదగిరి,మహిళా నాయకులు పార్వతి, నాయకులు వెంకన్న, శ్రీకాంత్,బీజేవైఎం నాయకులు అభిలాష్, రితిక్,మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## హస్తినాపురం నార్త్ ఎక్స్టెన్షన్ చౌరస్తాలో ట్రాన్స్‌ఫార్మర్ పేలుడు

**విద్యార్థులకు తృ టిలో తప్పిన పెను ప్రమాదం**

ఎల్ బి నగర్, సెప్టెంబర్7(అరుణ ప్రభ): హస్తినాపురం నార్త్ ఎక్స్టెన్షన్ చౌరస్తాలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కస్తూరి కాలనీలోని నర్సింగ్ కళాశాలకు చెందిన బస్సు మంగళవారం ఢీకొనడంతో ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న విద్యార్థులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది.ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో ఆయిల్ మొత్తం రోడ్డుపై పడటంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు స్పందించి, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,విద్యుత్ శాఖ ఏఈ పర్వత ఫోన్ చేసి సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించారు.అదేవిధంగా రోడ్డుపై పడిన ఆయిల్ వల్ల వాహనాలు జారిపడే ప్రమాదం ఉండటంతో, అక్కడ మట్టి పోయించి ప్రమాద నివారణకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, కళాశాల యాజమాన్యం తమ బస్సులను అత్యంత జాగ్రత్తగా నడిపించాలని, ప్రజల భద్రతకు ఎలాంటి ప్రమాదం కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బైరామల్‌గూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్, జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు బుర్రం ప్రకాష్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మల్‌రెడ్డి రంగారెడ్డి

### ఉచిత బస్సు ప్రయాణం తీరును పరిశీలించిన ఎమ్మెల్యే
### బొంగ్లూర్ ఓఆర్ఆర్ నుంచి ఇంజాపూర్ దాకా ప్రయాణం





అరుణప్రభ ప్రతినిధి ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మహిళా ప్రయాణికులతో మాట్లాడి... ఉచిత బస్సు ప్రయాణం అమలుతీరును తెలుసుకున్నారు. రంగారెడ్డి కలెక్టరేట్‌కు ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన... తిరిగి వెళ్లే క్రమంలో బొంగ్లూర్ ఓఆర్ఆర్ వద్ద కాసేపు ఆగారు. ఇదేసమయంలో ఇబ్రహీంపట్నం నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఆపిన ఆయన.... బస్కెక్కి కండక్టర్ వద్ద టికెట్ తీసుకున్నారు. సీట్లో కూర్చొని ప్రయాణించిన ఎమ్మెల్యే... బస్సులో వెళ్తున్న విద్యార్థినులు, మహిళలతో మాట్లాడారు. ఉచిత టికెట్ ప్రయాణం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. కళాశాల నుంచి తిరిగి వెళు_న్న పలువురు విద్యార్థినులు ఎమ్మెల్యేకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా చేకూరుతున్న ప్రయోజనాలను వివరించారు. గతంలో కళాశాల బస్సులో వెళితే తమకు యాభై వేల దాకా చెల్లించేవారమని.... ఉచిత బస్సు పథకంతో ఆర్టీసీలోనే ప్రయాణం చేస్తున్నట్లు చెప్పారు. పుట్టింటి నుంచి వస్తున్న ఓ మహిళ.... రూపాయి చెల్లించకుండా తన అమ్మానాన్నల వద్దకు వెళ్లి వస్తున్నట్లు వివరించారు. ఇలా... మరికొందరు ప్రయాణికులు సైతం ఉచిత ప్రయాణంతో కలుగుతున్న ప్రయోజనాలను ఎమ్మెల్యేతో పంచుకుని... ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. డ్రైవర్, కండక్టర్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే.... పరిస్థితిని ఆరా తీశారు. సిబ్బంది తన దృష్టికి తీసుకువచ్చిన పలుసమస్యలను పరిశీలిస్తామని చెప్పారు. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తెచ్చిన మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలో రోజూ దాదాపు నలభై లక్షల మంది ఉచిత ప్రయాణం చేస్తుంటే.... ఇబ్రహీంపట్నం డిపో పరిధిలోనే లక్ష మందికి పైగా ఉచితంగా ప్రయాణం చేస్తున్నట్లు మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో ఈవీలు తీసుకువస్తున్నట్లు చెప్పారు. అలాగే, కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీని నాశనం చేస్తే... యూనియన్ల పునరుద్ధరణ, గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు.

# వేధింపులను మౌనంగా భరించవద్దు.. నిర్భయంగా ఫిర్యాదు చేయండి

### విద్యభారతి గురుకుల పాఠశాలలో సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి




అరుణప్రభ 6 అక్టోబర్ మహబూబాబాద్ అర్బన్ : విద్యార్థులు ఎలాంటి వేధింపులను లేదా ర్యాగింగ్‌ను మౌనంగా భరించకూడదని, తక్షణమే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి స్వాతి మురారి సూచించారు. మంగళవారం డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో స్థానిక విద్య భారతి హైస్కూల్‌లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వేధింపులకు గురైనప్పుడు ఫిర్యాదు చేయడానికి విద్యార్థులు ఏమాత్రం సంకోచించవద్దని భరోసా ఇచ్చారు. బాధితుల మరియు పిర్యాదు చేసిన వారి వివరాలను ఎవరికీ బహిర్గతం చేయకుండా పూర్తి గోప్యంగా ఉంచుతారని, కాబట్టి భయం లేకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సేవల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అన్ని సంక్షేమ, రక్షణ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తుందని వివరించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి, వారిని పలు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు అడిగి ఉత్సాహపరిచారు. విద్యార్థులలో స్ఫూర్తి నింపుతూ.. ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులే తనకు స్ఫూర్తి అని చెప్పిన న్యాయమూర్తి విద్యార్థులు కూడా ఒక ఆదర్శాన్ని ఏర్పరచుకుని కష్టపడటంతో పాటు స్మార్ట్‌గా చదవాలన్నారు.నేటి తరం విద్యార్థులు ఇంటర్నెట్‌పై పూర్తిగా ఆధారపడకుండా, పరిమిత సమయంలో దాన్ని ఉపయోగించుకుంటూ పనికొచ్చే కొత్త విషయాలను నేర్చుకోవాలని హితవు పలికారు. మానసిక ఉల్లాసం కోసం 'పంచతంత్రం' వంటి మంచి పుస్తకాలు చదవడం, పెయింటింగ్ వంటి అభిరుచులను అలవరచుకోవాలని సూచించారు. చివరగా, సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాలను, ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లను పోస్ట్ చేయడం ఒక ఫ్యాషన్‌గా భావించవద్దని, అది ఆకతాయిల వేధింపులకు దారితీసే ప్రమాదం ఉందని విద్యార్థినులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తక్కళ్లపెల్లి ప్రభాకర్ రావు , ఉపాధ్యాయులబృందం, సిబ్బంది మరియు 200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

### ప్రజా సంక్షేమమే ధ్యేయంగా
### ముందుకు సాగుతున్న ప్రభుత్వం: మల్‌రెడ్డి రాంరెడ్డి



ఎల్బీనగర్: అరుణ ప్రభ. అక్టోబర్ 6.ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు చేపడుతోందని తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ శ్రీ మల్‌రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్‌లోని ఆర్టీసీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్‌రెడ్డి రాంరెడ్డి, గడ్డిఅన్నారం ఏఎంసీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు రేషన్ సేవలను మరింత సులభతరం, పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2026 ఆగస్టు 15న అధికారికంగా ప్రారంభించారని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్ సేవలు మరింత సులభంగా అందడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు.పేదల సంక్షేమం, ప్రజల ఆత్మగౌరవం, ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వారు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు."ప్రజా సంక్షేమమే ధ్యేయంగా... ప్రతి కుటుంబానికి భరోసాగా... ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం ఏఎంసీ డైరెక్టర్ మెగావత్ గణేష్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి, మైనారిటీ సీనియర్ నాయకులు జానిమియా, కాంగ్రెస్ నాయకులు షరీఫ్, అజయ్, కాలనీ వాసులు పెంటా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు.

### గజసింగవరం సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన విద్యుత్ శాఖ సీఈ.



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, అక్టోబర్ 6: రైతులు, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని టీజీఎన్‌పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ బి. అశోక్ ఆదేశించారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లో విద్యుత్ లోడ్లు, వోల్టేజ్ స్థాయిలు, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు, ఫీడర్ల స్థితిగతులు, విద్యుత్ సరఫరా పరిస్థితిని సీఈ పరిశీలించారు. వ్యవసాయ సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని ముందుగానే అంచనా వేసి, అవసరమైన చోట సామర్థ్యం పెంచాలని ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్లు విఫలమైన వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టి త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజీ వంటి సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించేలా క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సీఈ అశోక్ తెలిపారు. అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, కండక్టర్లు, ఫ్యూజులు, ఇతర విద్యుత్ సామగ్రిని ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, తరలింపు, ఏర్పాటు తదితర పనులను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారుల సమస్యలను సానుకూలంగా విని, వాటిని వెంటనే పరిష్కరించేలా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.సీఈ వెంట రాజన్న సిరిసిల్ల ఎస్ఈ శ్రీనివాస్ రావు, డీఈ బి. అంజయ్య తదితర విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ నిరంకుశ నిజాం పేరు మార్చండి

### బతకమ్మ చెరువుగా నామకరణం చేయండి
### వినతి పత్రం అందచేసిన ఎల్ది మల్లయ్య గౌడ్ పట్టణ బీజేపీ ఇంచార్జ్



అరుణప్రభ 6 అక్టోబర్ మహబూబాబాద్ అర్బన్ : మానుకోట పట్టణంలోని నిజాం చెరువు పేరు మార్చి బతకమ్మ చెరువుగా నామకరణం చేయాలని బీజేపీ పట్టణ ఇంచార్జ్ ఎల్ది మల్లయ్య గౌడ్ డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడ పాలకులు నిరంకుశ నిజాం పేరు తీసివేయకుండా ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నారని అన్నారు.నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం,నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ పబ్బం కోసం ,హైద్రాబాద్ లోని వారు దోచుకున్న సంపాదన కొల్లగొట్టడానికి నిజాం నవాబ్ జపం చేస్తున్నారని మండిపడ్డారు.మహిళల్ని బలవంతంగా బట్టలూడదీసి బతకమ్మ ఆటలు ఆడించడం,అడ్డు వచ్చిన వారిని రాక్షసంగా చంపడం ,మాన ప్రాణాలు దోచుకోవడం,కృరంగ హింసించడం నిజాంల ఆచారంగా వచ్చిందని అన్నారు.నిజాం ఏర్పాటు చేసిన కాశిం రిజ్వీ నాయకత్వంలోని రజాకార్ల వ్యవస్థని ఎదుర్కొని ఎందరో ప్రాణాలు కోల్పోయారన్నారు.అటువంటి నిజాం పేరు వెంటనే తొలగించి బతకమ్మ చెరువుగా నామకరణం చేయాలని తద్వారా మానుకోట మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముల్లంగి ప్రతాప్ రెడ్డి,జిల్లా కార్యదర్శి దార ఇందుభారతి,పట్టణ ఉపాధ్యక్షుడు రవియాదవ్,పట్టణ ప్రధానకార్యదర్శులు రవినాయక్,నరేష్ నాయక్,28వార్డ్ ఇంచార్జ్ చుక్కల నరేష్,దగ్గుల సుజాత,సురేష్,అనిల్ కుమార్,దార మమత,దీపక్ పటేల్,ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చిన్నజీయర్ స్వామీజీని కలిసిన మంత్రి తుమ్మల

### ఈ నెల 12న ఖమ్మంలో శ్రీ వెంకటేశ్వర దివ్యక్షేత్ర శంకుస్థాపన

అరుణ ప్రభ శంషాబాద్ జోన్ : ఖమ్మం: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, త్రిదండి శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామీజీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల స్వామీజీకి పాదాభివందనం చేసి, ఆయన దివ్యాశీస్సులు అందుకున్నారు.ఈ నెల 12వ తేదీన ఖమ్మం పట్టణంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర దివ్యక్షేత్రానికి శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరై తమ దివ్యహస్తాలతో శంకుస్థాపన చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిన్నజీయర్ స్వామీజీని ప్రత్యేకంగా ఆహ్వానించారు. పరమపూజ్య శ్రీ చిన్నజీయర్ స్వామీజీ అమృత హస్తాల మీదుగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ మహత్తర కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, చిన్నజీయర్ స్వామీజీ దివ్యాశీస్సులతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామివారి కృపాకటాక్షాలను పొందాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.




## వేములవాడ నుంచి పోటీపై కవిత క్లారిటీ

### ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు
### ప్రతి నియోజకవర్గంలో గట్టి పోటీ ఇస్తాం: కవిత

ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, అక్టోబర్ 6: రాబోయే శాసనసభ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గం నుంచి తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) తరపున తాను పోటీ చేయనున్నట్లు జరుగుతున్న ప్రచారంపై ఆ పార్టీ నాయకురాలు కల్వకుంట్ల కవిత స్పష్టతనిచ్చారు. వేములవాడ నుంచి పోటీ చేసే అంశంపై తాను గానీ, తమ పార్టీ గానీ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో విలేకరులు వేములవాడ నుంచి పోటీ చేస్తారనే ప్రచారంపై ప్రశ్నించగా కవిత స్పందించారు. ప్రస్తుతం ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. అయితే రాబోయే ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలోనూ తమ తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుందని, ప్రధాన రాజకీయ పార్టీలకు గట్టి పోటీ ఇస్తుందని కవిత తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రధాన రాజకీయ పార్టీలు విఫలమయ్యాయని ఆమె ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రజాక్షేత్రంలో నిలబడి పోరాడేందుకే తాము ముందుకు వచ్చామని పేర్కొన్నారు. నాయకులు ప్రజల కోసం పనిచేయకపోతే తమ సొంత స్థానాలను కాపాడుకోవడం కూడా కష్టమవుతుందని కవిత వ్యాఖ్యానించారు.



## రోడ్డుపైకి వచ్చిన మొసలి పిల్ల ..కాపాడిన యువత.

### ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకొని, గోదావరిలో వదిలిన వైనం

అరుణ ప్రభ :- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో మంగళవారం ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపైకి (మొసలి పిల్ల) రావడాన్ని గమనించిన స్థానిక యువత అప్రమత్తమయ్యారు. రోడ్డుపై వేగంగా వస్తున్న వాహనాల కింద పడి మొసలి పిల్లకు ప్రమాదం జరగకుండా చాకచక్యంగా పట్టుకున్నారు. వెంటనే మండల అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అటవీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మొసలి పిల్లను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. తరువాత అధికారులు దానిని సురక్షితంగా గోదావరి నదిలో వదిలిపెట్టారు. మొసలి పిల్లకు ఎటువంటి హాని కలగకుండా కాపాడి, అటవీ శాఖకు అప్పగించిన గ్రామ యువకుడు బబ్బు,రాయుడు వారి యువతను సారపాక డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ డి. కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అడవి జీవులు ఎక్కడ కనిపించినా వాటికి ఎవరూ హాని తలపెట్టవద్దు. అడవి జంతువులు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని" కోరారు. ఈ కార్యక్రమంలో సారపాక ఎఫ్.బి.ఓ జి. బాబు రావు, సాండెల్లపాడు ఎఫ్.బి.ఓ బి. భీమ్ చందర్, కృష్ణసాగర్ ఎఫ్.బి.ఓ బి. ఉపేందర్ పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే బాలు నాయక్ పర్యటన వివరాలు.



అరుణ ప్రభ, దేవరకొండ డివిజన్, అక్టోబర్ 6 ,దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నేడు అనగా బుధవారం దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని పలు కార్యక్రమాలలో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలలో తెలియజేసింది.ఉదయం 10 గంటలకు దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళ సమాఖ్య భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు 10 గంటల 30 నిమిషాలకు రత్యా తండాలో మహిళా సమాఖ్య భవనం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు.11 గంటల 30 నిమిషాలకు దేవరకొండ డిపో పరిధిలో తెలంగాణ ఆర్టీసీ ఎన్నికల సందర్భంగా, వర్కర్స్ యూనియన్ కు మద్దతుగా కార్మిక సంఘాల ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.



# పట్టభద్రుల ఓటు నమోదు ఉచితం

## ఇంచార్జి అడ్వైజర్‌గా రంగు రామచంద్రయ్య ఎంపిక

సారపాక: సామాజికవేత్త, ప్రముఖ న్యాయవాది రంగు రామచంద్రయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై రామచంద్రయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవతో పాటు న్యాయవాదిగా ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ కొనియాడారు. ఈ సందర్భంగా రాబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓటు నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు రంగు రామచంద్రయ్యను ఓటు నమోదు ఇంచార్జి అడ్వైజర్‌గా ఎంపిక చేసినట్లు సర్పంచ్ తెలిపారు. సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు రామచంద్రయ్య నెట్ సెంటర్‌లో ఉచితంగా ఓటు నమోదు చేసుకోవచ్చని, ఇందుకు అయ్యే ఖర్చును తానే భరిస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన విద్యావంతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సర్పంచ్ కోరారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన సర్పంచ్‌కు రంగు రామచంద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డొంకన చంద్రశేఖర్, దామెర ఆదినారాయణ, నాగోత్ భాస్కర్ రావు, బాలి శ్రీహరి, ఎల్. చందు నాయక్ తదితర నాయకులు, ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొని రామచంద్రయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వేధింపులను మౌనంగా భరించకండి.. ఎదురించండి

**ఒక్క ఫోన్ కాల్ చేస్తే రక్షణ కవచంలా షీ టీమ్**

**రెండు నెలల్లో ఆకతాయిలపై 4 ఎఫ్ఐఆర్‌లు.. 5 పెట్టి కేసులు**

**హాట్‌స్పాట్ల వద్ద మఫ్టీలో నిఘా: ఎస్పీ మహేష్ బి.గితే**



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, రాజన్న సిరిసిల్ల జిల్లా: మహిళలు, బాలికలు, విద్యార్థినులు ఎదుర్కొనే వేధింపులను మౌనంగా భరించకుండా ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సూచించారు. మహిళల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ఒక్క ఫోన్ కాల్ చేస్తే రక్షణ కవచంలా షీ టీమ్ అండగా నిలుస్తుందని తెలిపారు. గడిచిన రెండు నెలల కాలంలో షీ టీమ్‌కు అందిన ఫిర్యాదులపై స్పందించి ఆకతాయిలపై 4 ఎఫ్ఐఆర్‌లు, 5 పెట్టి కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మహిళలు, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థినులు, బాలికల రక్షణ కోసం జిల్లాలో షీ టీమ్ బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, మహిళలు పనిచేసే ప్రాంతాలు, రద్దీ ప్రాంతాలు, ఇతర సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో గుర్తించిన హాట్‌స్పాట్‌ల వద్ద షీ టీమ్ సిబ్బంది మఫ్టీ దుస్తుల్లో నిత్యం నిఘా కొనసాగిస్తున్నారని ఎస్పీ తెలిపారు. మహిళలు, విద్యార్థినులను వేధించే ఆకతాయిలను గుర్తించి అదుపులోకి తీసుకోవడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టం, సోషల్ మీడియా మోసాలు, మహిళలకు సంబంధించిన చట్టాలు తదితర అంశాలపై షీ టీమ్ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలు, విద్యార్థినులు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. తమ వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, సోషల్ మీడియాలో పరిచయమయ్యే వ్యక్తుల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చ రించారు. విద్యాసంస్థల్లో, రోడ్డుపై ప్రయాణించే సమయంలో, పని చేసే ప్రదేశాల్లో ఎవరైనా అవహేళనగా మాట్లాడినా, అసభ్యంగా ప్రవర్తించినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే షీ టీమ్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఈ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ మహేష్ బి.గితే స్పష్టం చేశారు. మహిళలు, బాలికలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులనైనా భయపడకుండా ఎదురించి పోలీసుల సహాయం పొందాలని ఆయన కోరారు.



# మౌనిక కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య.

ఎల్లారెడ్డిపేట అరుణప్రభ. రాజన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ ముక్క శంకర్ భార్య ముక్క మౌనిక గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య మంగళవారం రాజన్నపేటలోని ముక్క శంకర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మౌనిక చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మౌనిక మృతికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎనుగందుల నర్సింలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుసాని మోహన్ కుమార్, నమిలికొండ శ్రీనివాస్, కొండ ఆంజనేయులు గౌడ్, శివారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్పీలకు కనకదుర్గ అమ్మవారి ప్రసాదం అందజేత

ఎల్లారెడ్డిపేట అరుణప్రభసిరిసిల్లలోని జిల్లా పోలీసు శాఖకు చెందిన అధికారులను పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల డీఎస్పీ కత్రోజ్ నాగేంద్ర చారి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ గాండ్ల వెంకటేశ్వర్లులను పాత్రికేయులు కలిసి విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రసాదాన్ని అందించినట్లు పాత్రికేయులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, పాత్రికేయుల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో పరస్పర అభిప్రాయాలు పంచుకున్నారు.

# గ్రామ పరిశుభ్రత మనందరి బాధ్యత

**మొదటి బైపాస్‌లో నాలుగు రకాల చెత్తబుట్టలు ఏర్పాటు.**

**ఇంటి వద్దనే చెత్తను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందించాలి : సర్పంచ్ ఎలగందుల నర్సింలు.**



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ: గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ పాలకవర్గం పేర్కొంది. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ప్రజల్లో ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు మొదటి బైపాస్‌లో నాలుగు రకాల చెత్తబుట్టలను ఏర్పాటు చేశారు. వీటిని గ్రామ సర్పంచ్ ఎలగందుల నర్సింలు పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026 ప్రకారం ప్రతి ఇంట్లోనే చెత్తను వేరు చేయడం తప్పనిసరి అని తెలిపారు. తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు తదితరాలను వేర్వేరుగా విభజించి, పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త సేకరణ వ్యవస్థకు అందించాలని సూచించారు. ఇంటి వద్దే చెత్తను వేరు చేయడం ద్వారా గ్రామంలో పారిశుధ్య సమస్యలను తగ్గించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్తబుట్టలను వినియోగించాలని కోరారు. జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో నాలుగు రకాల చెత్తబుట్టలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామ పరిశుభ్రత కేవలం పంచాయతీ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన ఎల్లారెడ్డిపేటను నిర్మించగలమని పాలకవర్గం పేర్కొంది. ప్రతి కుటుంబం చెత్తను ఇంటి వద్దనే వేరు చేసి, పంచాయతీ ట్రాక్టర్ ద్వారా సేకరించే సిబ్బందికి అందించాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రం, ఉపసర్పంచ్ బందారి బాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, వార్డు సభ్యులు చెన్నయ్య, ద్యాగం నారాయణ, గంట బాలకిషన్, అంగూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కాపాడుకుంటాం

**కళాశాల అభివృద్ధికి అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేస్తాం.. ప్రజాప్రతినిధులు, నాయకుల హామీ**




ఎల్లారెడ్డిపేట అరుణప్రభ: ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మండల ప్రజలందరం కలిసి కాపాడుకుంటామని ప్రజాప్రతినిధులు, నాయకులు స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మరింత అభివృద్ధి చేసి, భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధిపై ప్రిన్సిపాల్ తుటికుర్ల శంకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల సమీపంలో కొనసాగుతోందని సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తుటికుర్ల శంకర్ మాట్లాడుతూ.. కళాశాలలో ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ రానున్న రోజుల్లో కళాశాలను గొప్ప విద్యా సంస్థగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. కళాశాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యాభిమానులు ముందుకు రావాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం త్వరలోనే డెవలప్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేసి, కళాశాలకు అవసరమైన మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తామని తెలిపారు. మండలంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విద్య అందిస్తున్న కళాశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా అందరి భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మన ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని నాయకులు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బలోపేతం చేయడానికి అవసరమైన సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ సర్పంచ్ ఎలగందుల నర్సింహులు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బుగ్గరాజేశ్వర తండా సర్పంచ్ అజ్మీరా తిరుపతి నాయక్, రాజన్నపేట సర్పంచ్ కల్లూరి బాపురెడ్డి, రిటైర్డ్ టీచర్ గంప నాగేంద్రం, వాసన వేణి పరశురాములు, నీరటి విష్ణు, వార్డు సభ్యులు గంట బాలకృష్ణ, మాలోత్ సాయికిరణ్ నాయక్, వివిధ పార్టీల నాయకులు కానపురం లక్ష్మణ్, నంది కిషన్, గుండడి రాంరెడ్డి, అంతరూపుల తిరుపతి, వంగ శ్రీకాంత్, శ్యాగ లక్ష్మణ్, మారవేణి రంజిత్ కుమార్ తదితరులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో కోడెల సంరక్షణ ఏదీ?

**విప్, ఎంపీలపై కవిత తీవ్ర ఆగ్రహం**

**కృష్ణశిలతోనే ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్**



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ : వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి, కోడెల సంరక్షణ, పట్టణ మౌలిక వసతులు, చేనేత కార్మికుల సమస్యలు, సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ రక్షణ సేన నాయకురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. వేములవాడ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె పలు కీలక అంశాలను ప్రస్తావించారు. అంతకుముందు రాజన్న స్వామిని దర్శించుకుని కోడె మొక్కు చెల్లించారు.

### కోడెల సంరక్షణపై ఆగ్రహం

భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో రాజన్న స్వామికి సమర్పించే కోడెల సంరక్షణలో ఆలయ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని కవిత ఆరోపించారు. కోడెలకు సరైన పశుగ్రాసం, ఆహారం, నీరు అందక అవి మృత్యువాత పడుతున్నాయని, చనిపోయిన కోడెలకు శాస్త్రోక్తంగా నిర్వహించాల్సిన అంత్యక్రియలు కూడా జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి పేరుతో మాట్లాడే స్థానిక ఎంపీ బండి సంజయ్ ఆలయంలో కళ్లముందే జరుగుతున్న కోడెల దుస్థితిపై స్పందించాలని డిమాండ్ చేశారు. కోడెలకు మెరుగైన వసతులు కల్పించి, వాటి సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

### కాంక్రీట్ వద్దు.. కృష్ణశిలతో నిర్మించాలి

రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.250 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్న కవిత, ఈ నిధులతో చేపట్టే నిర్మాణాలను పూర్తిగా కాంక్రీట్‌తో చేయడం సరికాదన్నారు. ఆగమశాస్త్ర సంప్రదాయాలను అనుసరించి కృష్ణశిలతో శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆలయ ప్రాశస్త్యానికి తగిన విధంగా నిపుణులైన శిల్పులు, ఆగమశాస్త్ర పండితుల సూచనలతో శతాబ్దాల పాటు నిలిచేలా పునర్నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు.

### రాజన్న చెరువు ప్రక్షాళన చేయాలి

వేములవాడ పట్టణ పారిశుధ్య పరిస్థితులపై కూడా కవిత విమర్శలు చేశారు. నిత్యం వేలాది మంది భక్తులు వచ్చే పుణ్యక్షేత్రంలో మౌలిక వసతులు, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదన్నారు. ఆలయం సమీపంలోని రాజన్న చెరువు తీవ్ర దుర్గంధంతో నిండిపోయిందని, చుట్టుపక్కల కాలనీలు, రుద్రభూమి ఉండటంతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి చెరువును ప్రక్షాళన చేయాలని కోరారు. వేములవాడ పట్టణానికి అత్యవసరమైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, పట్టణంలో రూ.5 కోట్లతో నిర్మించిన కూరగాయలు, మాంసం మార్కెట్లను వినియోగంలోకి తీసుకువచ్చి వ్యాపారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల ప్రాంతంలో అధిక సంఖ్యలో చేనేత కార్మికులు ఉన్నందున యాన్ డిపోను సిరిసిల్లలోనే ఏర్పాటు చేయాల్సి ఉండగా వేములవాడకు తరలించడంపై కవిత అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజకీయ ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకే డిపోను తరలించారని ఆమె ఆరోపించారు. సిరిసిల్లలోని పేద మగ్గం కార్మికులు ప్రతిరోజూ వేములవాడకు వచ్చి యాన్ కొనుగోలు చేయాల్సి రావడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాజకీయ అధికారం ప్రజల సౌకర్యం కోసం ఉపయోగించాలి తప్ప కార్మికులను ఇబ్బందులకు గురిచేసేందుకు కాదని అన్నారు.

### 63 వేల ఎకరాలకు సాగునీరు అందాలి

సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాలకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఆశించిన స్థాయిలో సాగునీరు అందలేదని కవిత పేర్కొన్నారు. రుద్రంగి వద్ద 0.5 టీఎంసీల సామర్థ్యంతో చేపడుతున్న రిజర్వాయర్, కాలువల పనులకు గతంలో రూ.200 కోట్లు కేటాయించినప్పటికీ 2018 నుంచి ఇప్పటివరకు పనులు పూర్తికాలేదని అన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేస్తే సుమారు 63 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని తెలిపారు. ధూమ్‌పేట వద్ద వరద కాలువ నుంచి లిఫ్ట్ ఏర్పాటు చేసి సనుగుల గ్రామంలోని పటేల్ చెరువు, ఎర్రకుంట చెరువులను అనుసంధానం చేస్తూ 0.5 టీఎంసీల రిజర్వాయర్ నిర్మిస్తే వేములవాడ, కోనరావుపేట, చందుర్తి మండలాల్లోని రైతులకు సాగునీటి ప్రయోజనం కలుగుతుందని సూచించారు. భూసేకరణ సమస్య కూడా తక్కువగా ఉన్నందున రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఇరిగేషన్ పనులపై దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.



# పోషణ అభియాన్‌తో ఆరోగ్యంపై అవగాహన రాచర్ల బొప్పాపూర్‌లో కార్యక్రమం

ఎల్లారెడ్డిపేట అరుణప్రభ: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్ అనూష, అంగన్వాడీ సూపర్వైజర్ బి. రేణుక, అంగన్వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం, పిల్లల ఎదుగుదలకు అవసరమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం, ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యంపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అంగన్వాడీ సిబ్బంది సూచించారు. గ్రామస్థాయిలో పోషణ అభియాన్ కార్యక్రమాల ద్వారా తల్లులు, పిల్లల్లో పోషకాహారంపై అవగాహన పెంచడం అభినందనీయమని సర్పంచ్ గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.

# ఉద్యోగం పేరుతో రష్యాకు పంపి.. ఆర్మీలో చేర్పించారంటూ ఫిర్యాదు.

**ఏజెంట్‌పై కేసు నమోదు.. భర్తను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని భార్య వేడుకోలు.**



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ,మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రష్యాకు పంపించి, అక్కడ తన భర్తను అతని ఇష్టానికి విరుద్ధంగా రష్యా ఆర్మీలో చేర్పించి ఉక్రెయిన్ సరిహద్దు యుద్ధ ప్రాంతానికి పంపించారని ఆరోపిస్తూ ఓ మహిళ పోలీసులను ఆశ్రయించింది. ఈ ఘటనపై ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నారాయణపూర్ గ్రామానికి చెందిన దోమటి రక్షిత, భర్త కిషన్, కులం రజక, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. తన భర్త దోమటి కిషన్‌కు సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో సిరిసిల్ల పట్టణానికి చెందిన ఆదిత్య మ్యాన్ పవర్ ఏజెంట్ ధర్నం శ్రీనివాస్ రష్యాలో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పినట్లు తెలిపింది. ఆయన మాటలు నమ్మిన తాము ఉద్యోగం కోసం రూ.2,50,000 చెల్లించినట్లు పేర్కొంది. అనంతరం 2026 సెప్టెంబర్ 5న తన భర్త ఉద్యోగం కోసం రష్యా వెళ్లినట్లు రక్షిత తెలిపింది. అయితే అక్కడికి వెళ్లిన తర్వాత అసలు విషయం తెలిసిందని, ఉద్యోగం పేరుతో తన భర్తను మోసం చేసి రష్యా ఆర్మీలో చేర్పించారని ఆరోపించింది. తనకు ఇష్టం లేకుండానే బలవంతంగా ఆర్మీలో చేర్చి ఉక్రెయిన్ సరిహద్దు యుద్ధ ప్రాంతానికి పంపించినట్లు తన భర్త ఫోన్ ద్వారా తెలిపాడని ఫిర్యాదులో పేర్కొంది. ఉద్యోగం పేరుతో మోసం చేసి తన భర్తను ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టిన ఏజెంట్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, యుద్ధ ప్రాంతంలో ఉన్న తన భర్తను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రక్షిత పోలీసులను కోరింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో ఏజెంట్ పాత్ర, నగదు చెల్లింపులు, రష్యాకు పంపిన విధానం తదితర అంశాలపై పోలీసులు విచారణ చేపడుతున్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల నాయకులు.**

**400 మంది కాంగ్రెస్ శ్రేణులతో తో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు - అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు**

**మండల కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు - కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మిగౌడ్**



అరుణప్రభ మహబూబాబాద్ అక్టోబర్ 06: మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ జన్మదిన వేడుకలను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా,పండుగ వాతావరణంలో కేసముద్రం మండలం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తో కలిసి నిర్వహించారు. మహబూబాబాద్ శాసనసభ్యులు మురళీ నాయక్ జన్మదిన వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మార్కెట్ చైర్మన్ గౌరవ గంట సంజీవరెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా కేక్ కట్ చేసి పార్టీ అధ్యక్షులు సమ్మిగౌడ్ కు కేక్ తినిపించి,పార్టీ కుటుంబ సభ్యుల తో కలిసి ఎమ్మెల్యే మురళీ నాయక్ కి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డిలి మాట్లాడుతూ మండలం లోని 400 మంది కాంగ్రెస్ కుటుంబ సభ్యులతో పుట్టినరోజు చేసుకున్న మానుకోట ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ గారు ఎంతో అదృష్టవంతులు అని, వారి సేవలు కేసముద్రం ఇంకా ఎన్నో చెయ్యాల్సి ఉందని, ఎమ్మెల్యే గారి గెలుపుకోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటూ పార్టీ ని ముందుకు నడిపించాలని, వారు ఆయూర్ ఆరోగ్యాలతో ఉండి మరింత రాజకీయంగా ఎదగాలని కోరుకున్నారు... కేసముద్రం మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లి లో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో స్థానిక మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధుల తో పాటు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,మండలం లోని అన్ని గ్రామ కమిటీ సభ్యులు,పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంగాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, కార్యకర్తలు మరియు ఎమ్మెల్యే అభిమానులు సుమారు 400 మందికి పైగా పెద్ద ఎత్తున పాల్గొని భారీ కేక్ కట్ చేసి మానుకోట శాసనసభ్యులు మురళీనాయక్ గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. ప్రియతమ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిజెస్తూ వారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు, కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపించే మురళి నాయక్ గారి నాయకత్వంలో మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, భవిష్యత్తులో ప్రజల ఆశీస్సులతో ఆయన మరిన్ని విజయాలు సాధించి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని కోరారు.ఈ శుభసందర్భంగా పార్టీ ని,మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్ గారిని నమ్ముకొని తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తను,వారి శ్రమను గుర్తించి వరకు అండగా ఉండాలని,ఇక ముందు ఉంటారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ పుట్టినరోజు వేడుకలోలి పీసీసీ సభ్యులు దస్రు నాయక్, టౌన్ పార్టీ అధ్యక్షులు రావుల మురళీ,అల్లం నాగేశ్వర్ రావు,అంబటి మహేందర్ రెడ్డి,వీరేష్ యాదవ్,ఆయూబ్ ఖాన్,బండారు వెంకన్న,కదిరే సురేందర్, బండారు దయాకర్,దామరకొండ ప్రవీణ్,బానోత్ వెంకన్న,బట్టు శ్రీనివాస్,భద్యనాయక్,ప్రభురాని,దనమ్మ,మహేందర్ గౌడ్,సర్పంచ్ లు బాలాజీ రెడ్డి, వీరాస్వామి,సూరయ్య,సంతోష్ నాయక్,సుమన్ నాయక్, శ్రీనివాస్ నాయక్, రామచంద్రు,నాయకులు సామల నర్సయ్య, పోలేపాక ఉప్పలయ్య,వోలం రాజు, చిదిరాల వసంత రావు, వోలం రాజు,రియాజ్ ఖాన్,మండలం లోని అన్ని గ్రామాల ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులు,కమిటీ అధ్యక్షులు,కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు మురళి నాయక్ అభిమానులు పాల్గొన్నారు..

# మైనార్టీ రెసిడెన్ స్కూల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

అరుణప్రభ 6 అక్టోబర్ మహబూబాబాద్ అర్బన్ : మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, తొర్రూరు మండల కేంద్రంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ వారికి అందిస్తున్న సౌకర్యాలు విద్య బోధనలు, డైట్ మెనూ, యూనిఫామ్, నోట్ బుక్స్, తదితర అంశాలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు, ప్రతి క్లాస్ రూమ్ తిరుగుతూ విద్య బోధనలను పరిశీలించారు. స్టోర్ గదిని పరిశీలించి నిత్యవసర వస్తువుల యొక్క నాణ్యత, గడువు తేదీలను పరిశీలించారు, స్టోర్ రిజిస్టర్ ను చెక్ చేశారు, ప్రభుత్వం కల్పిస్తున్న పక్క డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన ఆహార పదార్థాలతో వేడివేడి ఆహారాన్ని అందించాలని, వంట సిద్ధం చేసే సిబ్బందికి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, తగిన జాగ్రత్తలు పాటిస్తూ వంటలు సిద్ధం చేయాలన్నారు, కిచెన్ షెడ్యూలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తరగతి గదులలో నిరంతరం విద్యుత్, స్వచ్ఛమైన త్రాగునీరు అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. పిల్లలకు ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తుగా వారిని గమనిస్తూ ఉండాలని మానసిక స్థితిగతులను శిక్షణ తరగతుల నివారి నిర్వహించాలని తెలిపారు, నూతన విద్యా విధానం టెక్నాలజీ డిజిటల్ తరగతులు నిర్వహించి అత్యుత్తమ ఫలితాలను సాధించడం కోసం కృషి చేయాలని తెలిపారు, ప్రతి సబ్జెక్టు తోపాటు ఇంగ్లీష్ సబ్జెక్టు పై ప్రావీణ్యత వచ్చే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు, పిల్లలకు షెడ్యూలు ప్రకారం తరగతులు నిర్వహించాలని టెస్ట్ , నోట్స్ బుక్కులు, యూనిఫార్ములు అందించాలని, సూచించారు. వసతి గృహం ప్రాంగణంలో ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేయాలని అట్టి తాళపు చెవి ప్రత్యేక



అధికారి వద్ద ఉండాలని తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని నాగలక్ష్మి, తొర్రూరు ఆర్డీవో గణేష్, తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు

# చేపల వేటకు వెళ్లి కానరాని లోకాలకు..

**వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి..**
**మరుసటి రోజు వెలుగులోకి వచ్చిన విషాదం.**




ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, అక్టోబర్ 06: చేపల వేటకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. రాత్రంతా అతని ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోయింది. చివరకు మరుసటి రోజు ఓ వ్యవసాయ బావిలో అతని మృతదేహం లభించడంతో కుటుంబ సభ్యుల కన్నీటి రోదనలు మిన్నంటాయి. ప్రమాదవశాత్తు బావిలో పడి నీటిలో మునిగి మృతి చెందిన ఈ విషాద ఘటన గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. గంభీరావుపేట మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన కొమ్ము స్వామి (35) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన కులవృత్తిలో భాగంగా అప్పుడప్పుడు చేపల వేటకు వెళ్తుంటాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం చేపల వేటకు వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడు. అయితే రాత్రి అయినా స్వామి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. గ్రామ శివారుతో పాటు పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు. స్వామి ఏమయ్యాడో తెలియక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్న సమయంలో మంగళవారం ఉదయం విషాద సమాచారం అందింది. మంగళవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో నాగంపేట గ్రామానికి చెందిన నర్ర రాజిరెడ్డి ఫోన్ చేసి, తన వ్యవసాయ బావిలో ఓ వ్యక్తి నీటిలో పడి మృతిచెంది తేలుతూ కనిపిస్తున్నాడని సమాచారం ఇచ్చాడు. దీంతో స్వామి సోదరుడు కొమ్ము రమేష్, ఇతర కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బావిలో కనిపిస్తున్న మృతదేహాన్ని పరిశీలించగా అది కొమ్ము స్వామిదేనని గుర్తించారు. మృతదేహాన్ని బావి నుంచి బయటకు తీసి పరిశీలించగా నీటిలో మునిగి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చేపల వేటకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి వ్యవసాయ బావిలో పడిపోయి, నీటిలో ఊపిరాడక స్వామి మృతి చెంది ఉండవచ్చని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. స్వామి మృతిపై తమకు ఎవరిపైనా ఎలాంటి అనుమానం లేదని వారు పోలీసులకు తెలిపారు. కూలీ పనులు చేసుకుంటూ కుటుంబానికి అండగా ఉన్న స్వామి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. చేపల వేటకు వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులకు చివరకు అతని మృతదేహం లభించడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఘటనపై గంభీరావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గంభీరావుపేట సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ తెలిపారు.



## మీర్‌పేట్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
## బడంగ్‌పేట్ సర్కిల్ 60వ డివిజన్‌లో పనులకు శ్రీకారం

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని 60వ డివిజన్ మీర్‌పేట్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. మీర్‌పేట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రధాన రోడ్డు నుంచి దాతునగర్ కాలనీకి వెళ్లే ప్రధాన మార్గంలో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు జరుగుతున్న సమయంలో స్థానిక ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత గడువులో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓం సాయి ట్రావెల్స్ నిర్వాహకుడు

ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, అక్టోబర్ 6: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఓం సాయి ట్రావెల్స్ నిర్వాహకులు యమగొండ బాల్ రెడ్డి తన షాపు నుండి వ్యక్తి గత పనితోరోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బైక్‌పై వచ్చి ఢీకొట్టాడు. ఈ ఘటనలో బాల్రెడ్డి చేతికి స్వల్ప గాయమైంది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు నిమ్మ బాల్‌చందర్ రెడ్డి, బుగ్గ కృష్ణమూర్తి శర్మ, కనాపురం లక్ష్మణ్, వ్యాపారి బొమ్మకంటి భాస్కర్ గుప్తా తదితరులు బాల్రెడ్డిని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## అనాధ పిల్లల సమక్షంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

అరుణప్రభ 6 అక్టోబర్ మహబూబాబాద్ అర్బన్ : మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మదర్సా లోని అనాధ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదినోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది అదేవిధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎడ్ల రమేష్. నల్ల నరసింహారావు వార్డు కౌన్సిలర్ సల్వాజి దిలీప్ మహమ్మద్ జమీల్ ఎస్ కే ఫిరోజ్ జంగాల సదాశివుడు నాళ్ళ వేణుమాధవ్ ఎస్.కె ఫైజ్ తదితరులు పాల్గొన్నారు



## సబితా ఇంద్రారెడ్డి వైఫల్యంతోనే మహేశ్వరం అభివృద్ధి కుంటుపడింది: శ్రీరాములు

**రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, ఫాగింగ్ సమస్యలపై బీజేపీ నిరసన**

**బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయం వద్ద రాస్తారోకోలిలి**

**రేడియల్ రోడ్ నంబర్--26 పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్**

**ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు: శ్రీరాములు**



మహేశ్వరం నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్‌లో రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, ఫాగింగ్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన, రాస్తారోకో నిర్వహించారు. బడంగ్‌పేట్ సర్కిల్ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డి ఉన్నప్పటికీ నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికార యంత్రాంగంపై తగిన స్థాయిలో ఒత్తిడి తీసుకురావడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే వైఫల్యం కారణంగానే మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయని విమర్శించారు. బడంగ్‌పేట్, నాదర్‌గుల్, బాలాపూర్, మీర్‌పేట్, జిల్లెలగూడ, ప్రశాంతి హిల్స్ తదితర ప్రాంతాల్లో ప్రజలు రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు, పారిశుధ్య లోపం, ఫాగింగ్ కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలు అధికంగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ అందుకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని శ్రీరాములు ఆరోపించారు. జీహెచ్‌ఎంసీలో విలీనం అనంతరం ఈ ప్రాంతాల్లో సమస్యలు మరింత తీవ్రమయ్యాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీలో గళమెత్తాల్సిన అవసరం ఉందన్నారు. “స్థానిక ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డి గారు ఈ ప్రాంత ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం అసెంబ్లీలో ఎన్నిసార్లు మాట్లాడారు? ఆమె హయాంలో నియోజకవర్గంలో చారిత్రాత్మకంగా చెప్పుకునే ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగింది?” అని శ్రీరాములు ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీవాసులతో కలిసి బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న శ్రీరాములు డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యను కలిసి ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా రోడ్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు రేడియల్ రోడ్ నంబర్--26 పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, ఫాగింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ పదాధికారులు, మహిళా మోర్చా నాయకురాళ్లు, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణకు ఐక్యంగా పోరాడుదాం: ఇండియా కూటమి

**ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలకు వ్యతిరేకంగా నిరసన**

**రంగారెడ్డి కలెక్టరేట్ వద్ద భారీ మార్చ్, ధర్నా**

**ఓటర్ల జాబితాలో పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్**

**సీఈసీ ఏకపక్ష విధానాలను ఖండించిన కూటమి నేతలు**






రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన మార్చ్, ధర్నా నిర్వహించారు. ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ అనుసరిస్తున్న ఏకపక్ష విధానాలకు నిరసనగా, ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఏఐసీసీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలైన సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిరసన జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించేందుకు ఇండియా కూటమి తరపున ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలని, ఓటర్ల జాబితా రూపకల్పనలో పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ ఇండియా కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై తమ అభ్యంతరాలను పరిష్కరించాలని, ఓటర్ల జాబితా సవరణలో రాజకీయ పార్టీలకు, ప్రజలకు తగిన సమాచారం అందించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి, చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సీపీఎం కార్యదర్శి బోడ సామేలు, చేవెళ్ల ఇన్‌చార్జి భీమ్‌భరత్, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్‌భరత్, కాంగ్రెస్, ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నేతలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం ఇండియా కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలను గాలికి వదిలి..
# ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం: సబితా ఇంద్రారెడ్డి

**రూ.3.18 కోట్లతో తుక్కుగూడ--మంకల్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**రోడ్లు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**

**నిలిచిపోయిన పనులకు మళ్లీ నిధులు మంజూరు చేస్తున్నాం**

**పనులను నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలి: సబిత**



మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ--మంకల్ డివిజన్ పరిధిలో రూ.3 కోట్ల 18 లక్షల 50 వేల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. రావిర్యాల ఓల్డ్ బ్రిడ్జి నుంచి సర్దార్‌నగర్ వరకు డ్రైనేజీ పనులు, సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం ఆర్చ్ నుంచి రావిర్యాల వరకు బీటీ రోడ్డు, సీసీ రోడ్డు విస్తరణ పనులు, ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు నుంచి జన్నాయిగూడ వరకు రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవస్థానానికి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు వస్తుంటారని, సరైన రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు లేక వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి పనులతో భక్తులతో పాటు స్థానిక ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం సూర్యగిరి ఎల్లమ్మ దేవస్థానాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సబిత తెలిపారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మున్సిపల్ నిధులతో పలు రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆమె ఆరోపించారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ ద్వారా నిలిచిపోయిన పనులకు మళ్లీ నిధులు మంజూరు చేస్తున్నామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలను గాలికి వదిలి 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఆమె విమర్శించారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. మంజూరైన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు ప్రత్యామ్నాయ నీటి వసతిపై చర్యలు

కునుకుంట్ల, అక్టోబరు 6; (అరుణ ప్రభ న్యూస్) : ఎండిపోతున్న చీనీ తోటలను కాపాడేందుకు ప్రత్యామ్నాయ నీటి వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం తాడిమర్రి మండలం కునుకుంట్లలో ఎండిపోతున్న చీనీ తోటలను హార్టికల్చర్ అధికారి శ్రీనివాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు సాగునీటి కొరతతో తోటలు ఎండిపోతున్నాయని హరీష్ బాబుకు వివరించారు. సమస్యను మంత్రి సత్యకుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారని, రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు అందించుకుంటే ఒక్కో ట్యాంకర్‌కు రూ.800 చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సాగునీటి సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారంగా ఫార్మ్ పాండ్స్ ఏర్పాటు చేసుకునే రైతులకు నిబంధనల మేరకు 50 శాతం సబ్సిడీ అందే అవకాశం ఉందన్నారు. పంట బీమా చేసుకున్న అర్హులైన రైతులకు ప్రయోజనాలు అందేలా అధికారులు పంట నష్టాన్ని పరిశీలించాలని సూచించారు. అనంతరం కునుకుంట్ల ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను ప్రజలు హరీష్ బాబు దృష్టికి తీసుకురాగా, రెండు రోజుల్లో బోరు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీఓను ఆదేశించారు. హార్టికల్చర్ అధికారి శ్రీనివాసులు, వీఏఓ గాయత్రి, బీజేపీ నాయకులు దేవర రాము, కృష్ణంనాయుడు, ఆనంద్, వెంకటనాయుడు, శ్రీనివాసులు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు



# పేదలకు ఉచిత కంటి వైద్యం



ధర్మవరం, అక్టోబరు 6; (అరుణ ప్రభ న్యూస్) : పేద ప్రజలకు కంటి వెలుగును అందించడమే రోటరీ క్లబ్ లక్ష్యమని క్లబ్ అధ్యక్షులు జయసింహా, కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి పెద్దారెడ్డి తెలిపారు. అక్టోబరు 11న సాంస్కృతిక మండలిలో నిర్వహించనున్న ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం కరపత్రాలను వారు విడుదల చేశారు. దాతల సహకారంతో శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కీర్తిశేషులు చింతలూరు పద్మావతమ్మ, సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారులు రాఘవేంద్ర, కేదార్‌నాథ్, కోడళ్లు (సత్యకృప సిల్క్స్) దాతలుగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. కంటి పరీక్షలకు వచ్చే వారు ఆధార్, రేషన్, ఓటరు గుర్తింపు కార్డుల్లో ఏవైనా రెండు పత్రాల జిరాక్స్ ప్రతులతో పాటు ఫోన్ నంబర్, మూడు ఫొటోలు తీసుకురావాలని సూచించారు. బీపీ, షుగర్ అధికంగా ఉన్నవారు ముందుగా పరీక్షలు చేయించుకుని నియంత్రణలోకి వచ్చిన తర్వాత శిబిరానికి రావాలని తెలిపారు. శంకర కంటి ఆసుపత్రి, బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత పరీక్షలు, ఆపరేషన్, వసతి, రవాణాతో పాటు అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలు అందజేస్తామని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సాంస్కృతిక మండలి అధ్యక్షులు సత్రశాల ప్రసన్నకుమార్, సోలిగాళ్ల వెంకటేశులు, బండారు వెంకటచలం, సుదర్శన్‌గుప్తా, గూడూరు నాగరాజు, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ధర్మవరం, అక్టోబరు 6; (అరుణ ప్రభ న్యూస్) : ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించి, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్‌ఖాన్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ డి.దిల్షాద్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజినమ్మ, అదెమ్మ, సాయిలీల మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల వేతనాలను పెంచి ఏడేళ్లు అవుతున్నందున పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. గత 20 ఏళ్లుగా ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న తమకు అన్ని రకాల సెలవులు కల్పించాలని, అంగన్‌వాడీ సిబ్బందికి అమలవుతున్న సెలవులను వేసవి సెలవులు మినహాయించి ఆశా వర్కర్లకు కూడా వర్తింపజేయాలని కోరారు. నెలకు రూ.10 వేల వేతనంలోనే పీహెచ్‌సీలు, ఆసుపత్రులకు వెళ్లి రావడానికి రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు ఖర్చవుతోందని తెలిపారు. ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు అప్పగించడం, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సిబ్బంది సంఖ్యను పెంచకపోవడంతో పనిభారం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్ల సంఖ్యను జనాభాకు అనుగుణంగా పెంచడంతో పాటు నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలని, సమస్యలను సానుకూలంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఆశా యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన అవసరం

అరుణప్రభ 6 అక్టోబర్ మహబూబాబాద్ : మహబూబాబాద్ మండలంలోని అమనగల్ రెవెన్యూ పరిధిలో బలరాం తండా గ్రామపంచాయతీలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ గురించి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ విజయచంద్ర రైతులకు సమగ్రంగా వివరించారు. వ్యవసాయ రుణాలు పొందాలన్నా ,రైతు బంధు, ప్రభుత్వం ద్వారా పంట కొనుగోలు చేయాలన్న మరియు వివిధ రకాల వ్యవసాయ లబ్ధి పొందాలంటే వ్యవసాయ భూమి కలిగిన రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డి, ఏ ఈ ఓ బాలాజీ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి బ్యాంకు ఖాతాదారుల బంగారు ఆభరణాలను దుర్వినియోగం చేసిన బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్

## సుమారు రూ.1 కోటి విలువైన 700.927 గ్రాముల బంగారు ఆభరణాలు రికవరీ

అరుణప్రభ 6 అక్టోబర్ మహబూబాబాద్ అర్బన్ : మహబూబాబాద్ పట్టణంలోని ఇండియన్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న భూక్య రాజేష్ ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి, బ్యాంకులో ఖాతాదారులు తనఖా పెట్టిన బంగారు ఆభరణాలను బ్యాంకు అధికారులకు తెలియకుండా దుర్వినియోగం చేసి, మహబూబాబాద్‌లోని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్లో తనఖా పెట్టినట్లు విచారణలో వెల్లడైంది ఈ విషయంపై ఇండియన్ బ్యాంకు మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 12.08.2026న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడు భూక్య రాజేష్‌ను 22.09.2026న అరెస్ట్ చేసి, గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు జైలుకు తరలించడం జరిగింది. కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడు మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్‌లో తనఖా పెట్టిన ఇండియన్ బ్యాంకు ఖాతాదారుల బంగారు ఆభరణాలను రికవరీ చేసేందుకు, నిందితుడు భూక్య రాజేష్‌ను 05.10.2026న గౌరవ న్యాయస్థానం అనుమతితో పోలీస్ కస్టడీకి తీసుకోవడం జరిగింది పోలీస్ కస్టడీలో నిందితుడిని విచారించగా, అతను మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్‌లో తనఖా పెట్టిన సుమారు రూ.1 కోటి విలువైన 700.927 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ చేయడం జరిగింది. కావున, ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలను తనఖా పెట్టిన ఖాతాదారులు బ్యాంకు అధికారులను సంప్రదించి, తమకు సంబంధించిన బంగారు ఆభరణాలను పొందవచ్చునని సీఐ తెలిపారు. ఈ కేసులో దర్యాప్తును మహబూబాబాద్ టౌన్ పోలీసులు కొనసాగిస్తున్నారు

# కృష్ణ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి



ధర్మవరం, అక్టోబరు 6; (అరుణ ప్రభ న్యూస్) : ధర్మవరం పట్టణంలో దివంగత సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కేటాయించి అనుమతులు మంజూరు చేయాలని కృష్ణ-మహేష్‌బాబు అభిమాన సంఘం ప్రతినిధులు కోరారు. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా తెలుగు సినీ రంగానికి కృష్ణ అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత కృష్ణ గౌరవార్థం విగ్రహం ఏర్పాటు చేయాలన్న అభిమానుల ఆకాంక్షను ప్రజాప్రతినిధులు, అధికారులు సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా వడ్డె ఓబన్న వర్ధంతి

ధర్మవరం, అక్టోబరు 6; (అరుణ ప్రభ న్యూస్) : ధర్మవరం పట్టణంలో వడ్డె ఓబన్న వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఓబన్న సేవలను, జ్ఞాపకాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో బండ్లపల్లి రాజు, కుంచపు చంద్రాయుడు, రేపన్న శ్రీరాములు, కుంచపు సుధాకర్, మల్లెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




# కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ధర్మవరం, అక్టోబరు 6; (అరుణ ప్రభ న్యూస్) : కాంట్రాక్ట్ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని మెడికల్ హెల్త్ కాంట్రాక్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా ధర్మవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద మహాధర్నా నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో రెగ్యులర్ సిబ్బందితో సమానంగా విధులు నిర్వహిస్తున్నా ఉద్యోగ భద్రత, నైట్ అలవెన్సులు, చైల్డ్ కేర్ లీవులు వంటి సౌకర్యాలు అందడం లేదన్నారు. కొందరు 17 ఏళ్లుగా కాంట్రాక్ట్ ఉద్యోగులుగానే కొనసాగుతున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతో పాటు అప్పటి వరకు గ్రాస్ శాలరీ, హెల్త్ కార్డులు, నైట్ అలవెన్సులు కల్పించాలని కోరారు. కోవిడ్‌లో మృతిచెందిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న వారికి సొంత జిల్లాలకు బదిలీలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అమెరికా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సుప్రియ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్



అరుణప్రభ మహబూబాబాద్, అక్టోబర్ 06: అమెరికాలోని మిస్సోరి రాష్ట్రం సెయింట్ లూయిస్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి చెందిన దారం సుప్రియ మృతి చెందడం పట్ల మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు భర్త రంజిత్ ఉద్యోగరీత్యా అమెరికాలో నివాసం ఉంటుండగా, సుప్రియ తన స్నేహితురాలితో కలిసి కారులో ఇంటికి వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి ట్రక్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది,ఈ ఘటనలో సుప్రియ అక్కడికక్కడే మృతి చెందారు ఈ విషాద ఘటన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు నేడు మహబూబాబాద్‌లో నివాసం ఉంటున్న సుప్రియ మామ, చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన కొదుమూరి వెంకన్న,రాధిక గారిని పరామర్శించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు, ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు సుప్రియ మృతి పట్ల సత్యవతి రాథోడ్ గారు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ పరామర్శ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ యువ నాయకులు గుగులోత్ శ్రీరామ్ నాయక్, మహబూబాబాద్ పట్టణ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు గద్దె రవి, కౌన్సిలర్ గద్దె నీరజ రవి, బొడ శ్రీను నాయక్, మన్యు ప్యాట్నీ, కౌసల్యదేవిపల్లి సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, బొమ్మకంటి వెంకట్ గౌడ్, కొదుమూరి శంకర్ లింగం, కొదుమూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేయాలి

### దోమల పెరుగుదలను అరికట్టాలి..

### ఆశా డే సమావేశంలో డిఎంహెచ్ తుకారం రాథోడ్..

అరుణ ప్రభ :- ప్రజల ఆరోగ్యమే తమ లక్ష్యంగా వైద్యశాఖ సిబ్బంది ఆశా వర్కర్లు పనిచేయాలని జిల్లా వైద్యాధికారి తుకారం రాథోడ్ అన్నారు. మంగళవారం బూర్గంపాడు మండల పరిధిలోని మోరంపల్లి బంజరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆశా డే కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి తుకారం రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల పెరుగుదలను గుర్తించి వెంటనే అరికట్టే చర్యలు చేపట్టాలన్నారు. వైద్యశాఖ, ఆశా వర్కర్లు ఇంటింటికి తిరుగుతూ ఇంటి యజమానిని కలుపుకొని వారి ఇంట్లో ఎలాంటి నిల్వ నీళ్లు లేకుండా ఉంచుకునేందుకు సూచించాలని దోమలు పెరిగి లార్వా నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని ఇంటిలో ఇంటి బయట పరిశుభ్రమైన వాతావరణం ఎప్పటికప్పుడు ఉండే విధంగా చరోచూపాలని పలు సూచనలు ఇవ్వాలన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాలతో ప్రజల్లో భయం లేకుండా ప్రభుత్వ వైద్యంతో తగ్గుతుందని రోగులకు సూచనలు అందించాలన్నారు. ఆశ వర్కర్లు తమ తమ గ్రామాల్లో ఎప్పటికప్పుడు ఆరోగ్య విషయాలను పర్యవేక్షిస్తూ రికార్డులను తయారు చేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి హాస్టల్లో క్యాంపులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. క్యాంపు నిర్వహించేటప్పుడు ఒక రిజిస్టర్ను మెయింటినెన్స్ చేయాలని సూచించారు. మంచి సేవలు అందించిన వారిని అభినందించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రిజిస్టర్, ల్యాబ్ రూమ్,



మెడిసిన్ స్టోర్ రూమ్, ఇన్ పేషెంట్ల రూమ్ మీటింగ్ హాల్, ప్రజలకు డ్రింకింగ్ వాటర్, టాయిలెట్ వంటి సౌకర్యాలు ప్రత్యేకించి పర్యవేక్షించి అభినందించారు. స్టాఫ్ నర్స్ లను డెలివరీ చేసే విధంగా కోచింగ్ కి పంపిస్తామని తెలిపారు. అదేవిధంగా నైట్ వాచ్మెన్ (సెక్యూరిటీ గార్డ్) ను ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ విజయలక్ష్మి, హెచ్ఈఓ లు వెంకట నరసమ్మ, రమణ, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుకు ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షలు 20వ రోజుకు




అల్వాల్: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 20వ రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చి, వారి సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఉద్యమకారులు కోరారు. హామీల అమలులో జాప్యం చేయకుండా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 20వ రోజు రిలే నిరాహార దీక్షలో ఉద్యమకారులు నాగేశ్వర్, శివప్రసాద్, సత్తయ్య కూర్చున్నారు. ఈ దీక్షకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట లక్ష్మీకాంతరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పటోళ్ల సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, దయాకర్, అనంతుల సంతోష్, డోలి సుధీర్, ముత్యాలు మల్లేష్, మురళి, సంగమేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొని ఉద్యమకారులకు మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. హామీల అమలు జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఉద్యమకారులు స్పష్టం చేశారు.

# విద్యార్థుల ఆధ్వర్యంలో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్






నాగారం: నారాయణ ఒలింపియాడ్ స్కూల్ నాగారం బ్రాంచ్‌లో విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. గత మూడు నెలలుగా విద్యార్థులు సాధించిన అభ్యాసం, పురోగతి, అనుభవాలను తల్లిదండ్రులకు స్వయంగా వివరించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలు, చేపట్టిన కార్యకలాపాలు, సాధించిన విజయాలు, తమలో వచ్చిన మార్పులను తల్లిదండ్రులకు స్వయంగా వివరించారు. ఎంతో ఆత్మవిశ్వాసంతో తమ అభ్యాసాన్ని వివరించిన విద్యార్థులు, తమ అవగాహనతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలను చక్కగా ప్రదర్శించారు. ఉపాధ్యాయులు రూపొందించిన వివిధ లెర్నింగ్ టీచింగ్ మెటీరియల్స్ తో పాటు వినూత్నమైన అభ్యసన ఉపకరణాలను ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులు ఆయా ఉపకరణాల ఉపయోగం, వాటి ద్వారా తాము నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రులకు వివరించారు. దీంతో కార్యక్రమం ఆసక్తికరంగా, ఇంటరాక్టివ్‌గా సాగింది. కార్యక్రమానికి సికింద్రాబాద్ జోన్ ఏజీఎం పురుషోత్తం రెడ్డి, ఈ-కిడ్స్ ఆర్అండ్‌డీ హెడ్ అబిదున్నిసా, ఈ-కిడ్స్ కోఆర్డినేటర్ అంబిక, ఈ-చాంప్స్ ఆర్అండ్‌డీ హెడ్ శర్వాణి రెడ్డి, ఈ-చాంప్స్ కోఆర్డినేటర్ దీప్తి, ప్రిన్సిపాల్ శోభా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న, ఆయేషా, స్కూల్ ఏఓ మనోజ్ హాజరై విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. వారి సాన్నిధ్యం, ప్రోత్సాహం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన బోధనా, బోధనేతర సిబ్బందిని పాఠశాల యాజమాన్యం అభినందించింది. విద్యార్థులు నాయకత్వం వహిస్తూ, తాము నేర్చుకున్న విషయాలను స్వయంగా వివరిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించేందుకు స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ ఒక చక్కటి వేదికగా నిలిచింది.



## తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ధర్మవరం, అక్టోబరు 6; (అరుణ ప్రభ న్యూస్) : ప్రజలకు మరింత చేరువగా తపాలా సేవలను అందించడంతో పాటు వివిధ పొదుపు, బీమా పథకాలపై అవగాహన కల్పించేందుకు తపాలా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు హిందూపురం డివిజన్ సూపరింటెండెంట్ ఎన్.రెడ్డిభాష తెలిపారు. అక్టోబరు 9 నుంచి 15 వరకు నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా ధర్మవరం పోస్టాఫీసులో ప్రజలు, సిబ్బందికి వివిధ సేవలు, పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెడ్డిభాష మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా పీఎల్ఐ, ఆర్‌పీఎల్ఐ బీమా సేవలతో పాటు సుకన్య సమృద్ధి ఖాతా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చిన్నారుల భవిష్యత్ అవసరాల కోసం తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి ఖాతాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధర్మవరం పోస్టాఫీసులో ఆధార్ సేవలతో పాటు అందుబాటులో ఉన్న ఇతర తపాలా సేవలను కూడా ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, హెడ్ పోస్ట్‌మాస్టర్ భానుకుమార్, ఏపీఎం విజయ్‌కుమార్ నాయక్, డీఓ పీఎల్ఐ వెంకట కిషోర్, ఎంఈ నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.




## జన్మదిన వేడుకల్లో సీనియర్ అడ్వకేట్ రంగు రామచంద్రయ్యకు ఘన సత్కారం

అరుణ ప్రభ :- సారపాక గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ అడ్వకేట్ రంగు రామచంద్రయ్య జన్మదిన సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, బీఎంఎస్ రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు, కామేశ్వరరావు, వైష్ణవి స్టూడియో సుబ్రహ్మణ్యం, గోవర్ధన్ తదితరులు రామచంద్రయ్యను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. సామాజిక సేవా దృక్పథంతో పాటు న్యాయవాదిగా ప్రజలకు సేవలందిస్తున్న రామచంద్రయ్య పట్టభద్రుల ఓటు నమోదు ఇన్‌చార్జిగా ఎంపిక కావడం ఆయన సేవా తత్వానికి, ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనమని పలువురు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తనవంతు కృషి చేస్తూ సేవా భావంతో ముందుకు సాగుతున్న ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.



## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 24 కుర్చీల అందజేత

గజ్వేల్: తమ తల్లిదండ్రులు బెలిదె గౌరయ్య, మంగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు బెలిదె గంగాధర్, ప్రవీణ్ కుమార్ గజ్వేల్ బార్ అసోసియేషన్‌కు 24 కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ సాగర్ మాట్లాడుతూ.. బార్ అసోసియేషన్‌కు కుర్చీల అవసరం ఉందని తెలుసుకున్న రిమ్మనగూడ గ్రామానికి చెందిన బెలిదె గంగాధర్, ప్రవీణ్ కుమార్ స్వచ్ఛందంగా స్పందించి కుర్చీలు అందజేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. న్యాయవాదుల సౌకర్యార్థం తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కుర్చీలను అందజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బెలిదె గంగాధర్, ప్రవీణ్ కుమార్‌లను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ సాగర్, సీనియర్ న్యాయవాది బాలముకుందారెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పార్థసారథి, బొగ్గుల సురేష్, బి. భాస్కర్, నర్సింహా చారి, హరి శంకర్, స్వామి, పరమేశ్వర్, శ్రీనివాస్, దినేష్, జీడిపల్లి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బార్ల యజమానులకు నష్టం లేదు.. వినియోగదారులపై స్వల్ప భారం: మంత్రి జూపల్లి

**ప్రివిలేజ్ ఫీజుతో బార్ల యజమానులకు నష్టం లేదన్న మంత్రి జూపల్లి**

**వినియోగదారులపై పడేది స్వల్ప భారమేనని స్పష్టీకరణ**

**బీఆర్ఎస్ హయాంలో మద్యం ఆదాయం 260 శాతం పెరిగిందని వెల్లడి**

రాష్ట్రంలో కొత్తగా ప్రతిపాదించిన ప్రివిలేజ్ ఫీజు వల్ల బార్ల యజమానులకు ఎలాంటి నష్టం జరగదని, వినియోగదారులపై మాత్రమే స్వల్ప భారం పడుతుందని తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ప్రివిలేజ్ ఫీజును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బార్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ చేపట్టిన నిరసనలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మద్యం ధరలు పెంచడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందే తప్ప, వినియోగం పెద్దగా తగ్గదని గత అనుభవాలు చెబుతున్నాయన్నారు. హైదరాబాద్ నగరం అప్‌గ్రేడ్ అయినందున, ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధంగానే ఇక్కడా బార్ లైసెన్సులను జారీ చేశామని తెలిపారు. ఈ కొత్త రుసుము బార్ యాజమాన్యాలకు నష్టం కలిగించేది కాదని ఆయన పునరుద్ఘాటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మద్యం ద్వారా వచ్చే ఆదాయం రూ.10,000 కోట్ల నుంచి రూ.36,000 కోట్లకు, అంటే దాదాపు 260 శాతం పెరిగిందని జూపల్లి గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యం ఆదాయం ప్రస్తుతం రూ.40,000 కోట్లుగా ఉందని వివరించారు. ప్రభుత్వం చట్ట ప్రకారమే ముందుకు వెళుతోందని, మద్యం ఉత్పత్తికి నీటి కొరత ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
బుధవారం, అక్టోబరు 7, 2026

# విశ్వంభర ఓటీటీ డీల్ ఫైనల్



మెగాస్టార్ చిరంజీవి-వసిష్ఠ ల కలయికలో తెరకెక్కుతున్న విశ్వంభర చిత్రం విడుదల తేదీ కోసం మెగా ఫ్యాన్స్ ని మేకర్స్ తెగ వెయిట్ చేయిస్తున్నారు. గత ఏడాదిన్నరగా విశ్వంభర విడుదల ఇదిగో అదిగో అనడమే కానీ సీజీ వర్క్ కారణంగా ఇప్పటివరకు మేకర్స్ విడుదల తేదీని ప్రకటించడం లేదు. తాజాగా విశ్వంభర డిజిటల్ రైట్స్ కోసం జీ 5 పోటీపడుతోందని తెలుస్తుంది. వసిష్ఠ - కళ్యాణ్ రామ్ ల బింబిసార చిత్రాన్ని, అలాగే రీసెంట్ గా మెగాస్టార్ చిరు నటించిన మన శంకర వరప్రసాద్ గారు చిత్రాల ఓటీటీ హక్కులను దక్కించుకుని లాభపడిన జీ 5 ఇప్పుడు చిరు-వసిష్ఠ ల విశ్వంభర హక్కులను వదులుకోకూడదని డిసైడ్ అయ్యి మంచి డీల్ పెట్టినట్లుగా తెలుస్తుంది. ప్రస్తుతం జీ 5 తో విశ్వంభర మేకర్స్ చర్చలు జరుపుతున్నారని, ఈ వారంలోనే దాదాపుగా విశ్వంభర ఓటీటీ డీల్ క్లోజ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి జీ 5 పెట్టిన ఫ్యాన్సీ డీల్ నచ్చితే మేకర్స్ జీ5కి డిజిటల్ హక్కులను ఇచ్చేసి సినిమా విడుదల తేదీ అనౌన్స్ చేస్తారని మీడియా సర్కిల్స్ టాక్.



# రెడ్ హాట్ మీనాక్షి

గ్లామర్

బ్యూటీ మీనాక్షి చౌదరి సంక్రాంతి లక్కీ గర్ల్ గా మారిపోయింది. గత ఏడాది, ఈ ఏడాది సంక్రాంతికి మీనాక్షి మంచి హిట్స్ లో భాగమైంది. ప్రస్తుతం నాగ చైతన్య తో కలిసి వృషకర్మ చిత్రంలో నటిస్తున్న ఈ బ్యూటీ పేరు ప్రెజెంట్ చాలా ప్రాజెక్ట్స్ లో వినిపిస్తుంది. ఎక్కువగా శ్రీవారి దర్శనం చేసుకునే మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలో చాలా యాక్టీవ్ గా ఉంటుంది. గ్లామర్ ఫోటో షూట్స్ తో గేలం వేసే మీనాక్షి చౌదరి మరోమారు రెడ్ డ్రెస్ లో మత్తెక్కించింది. స్లీవ్ లెస్ ఫుల్ మోడ్రెన్ వేర్ లో మీనాక్షి అందాలను చూపించి చూపించకుండా యూత్ మనసు కొల్లగొట్టింది. లూజ్ హెయిర్ తో మీనాక్షి చౌదరి న్యూ లుక్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మీనాక్షి కొత్త లుక్ చూసి రెడ్ హాట్ మీనాక్షి అంటూ అభిమానులే కాదు నెటిజెన్స్ కూడా కామెంట్లు పెడుతున్నారు.



## బాలయ్యా.. ఆదిత్య 999

# ఏం చేస్తారు!

నందమూరి నటసింహ బాలకృష్ణ ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చీదీఖ 111 ప్రాజెక్ట్ ని సైలెంట్ గా ట్రాక్ లోకి ఎక్కించేసి రెగ్యులర్ షూట్ కి వెళ్లిపోయారు. ఈ చిత్రంలో మంచు మనోజ్ విలన్ గా కనిపిస్తారని న్యూస్ ఉండగా.. హీరోయిన్ గా నయనతార నటిస్తుంది. అయితే నందమూరి బాలకృష్ణ తన తదుపరి చిత్రాన్ని ఆదిత్య 369 కి సీక్వెల్ గా ఆదిత్య999 చేస్తారని.. దరకుడిగా క్రిష్ ఉంటారని అన్నారు. ఘాటీ తర్వాత క్రిష్ పేరు ఆదిత్య 999 విషయంలో వినిపించడం లేదు. మరోపక్క బాలకృష్ణ ఆదిత్య 999 ద్వారానే తన కొడుకు మోక్షజ్ఞ ను ఇండస్ట్రీ కి ఇంట్రడ్యూస్ చేస్తానని చెప్పారు. ఇప్పుడు బాలయ్య కి కథలు చెప్పే దర్శకులు ఎక్కువయ్యారు. అందులో కొరటాల, వివేక్ ఆత్రేయ తో పాటుగా విశ్వంభర దర్శకుడు వసిష్ఠ చేరాడు అని.. వసిష్ఠ చెప్పిన కథకు బాలయ్య కనెక్ట్ అయ్యారనే న్యూస్ వినిపిస్తుంది. విశ్వంభర తర్వాత వసిష్ఠ రవితేజ తో సినిమా అనుకున్నారు, ఇప్పుడు ఆ లైన్ లోకి బాలయ్య చేరారు అంటున్నారు. ఇది విన్న నందమూరి అభిమానులు బాలయ్యా.. మరి ఆదిత్య 999 ని ఏం చేయాలనుకుంటున్నారు. మీరు అది లేట్ చేస్తే.. మోక్షు ఎంట్రీ ఇంకా ఆలస్యమైపోతుంది.. కాస్త ఆలోచించమని రిక్వెస్ట్ చెయ్యడం హాట్ టాపిక్ అవుతోంది.

# పుస్తక రూపంలో రమాప్రభ జీవిత కథ.. 'ఇదేనండి నా కథ' ఆవిష్కరణ



### సీనియర్ నటి రమాప్రభ జీవిత కథ పుస్తక రూపంలో విడుదల

### 'రమాప్రభ.. ఇదేనండి నా కథ' పేరుతో పుస్తకం ఆవిష్కరణ

### ఆమె 81వ పుట్టినరోజు సందర్భంగా మదనపల్లెలో కార్యక్రమం

సీనియర్ నటి రమాప్రభ జీవిత ప్రయాణం పుస్తక రూపంలోకి వచ్చింది. 'రమాప్రభ.. ఇదేనండి నా కథ' పేరుతో వెలువడిన ఈ పుస్తకాన్ని ఆమె 81వ పుట్టినరోజు సందర్భంగా ఆవిష్కరించారు. అన్న మయ్య జిల్లా మదనపల్లె మండలంలోని బసినకొండ పంచాయతీ, గంగన్నగారిపల్లెలో ఉన్న ఆమె నివాసంలో స్థానిక ప్రముఖులు, అభిమానులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొంతకాలంగా సినీ పరిశ్రమకు దూరంగా ఉంటూ రమాప్రభ ఆధ్యాత్మిక జీవనం గడుపుతున్నారు. స్థానిక డిగ్రీ కళాశాల అధ్యా పకురాలు జింకల మోహనవల్లి, ఏడాది పాటు ఆమెను ఒప్పించి ఈ పుస్తకాన్ని రచించారు. సాధారణంగా చాలామంది తమ ఆత్మకథలను తామే రాసుకుంటారని, కానీ తన కథను మరొకరు రాయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా రమాప్రభ అన్నారు. రమాప్రభ పుట్టినరోజున ఈ పుస్తకాన్ని విడుదల చేయడం ఆనందంగా ఉందని రచయిత్రి మోహనవల్లి తెలిపారు. నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో 1400కు పైగా చిత్రాల్లో నటించి రమాప్రభ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఈ పుస్తకంలో ఆమె సినీ జీవితంలోని ఎత్తుపల్లాలతో పాటు, వ్యక్తిగత జీవితంలోని తీపి, చేదు జ్ఞాపకాలను పొందుపరిచారు. చిత్రజ్యోతి కథనం ప్రకారం, ఈ కార్యక్రమానికి నవలా రచయిత టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి, యాదవల్లి భారతి, పలువురు స్థానిక ప్రముఖులు, ఆమె అభిమానులు హాజరయ్యారు. వెండితెరపై ఓ వెలుగు వెలిగిన నాటి నుంచి మదనపల్లెలో ప్రశాంత జీవనం గడుపుతున్న నేటి వరకు ఆమె ప్రయాణాన్ని ఈ పుస్తకం ఆవిష్కరిస్తుంది.

CORPORATE OFFICE: SNEHALA MEDIA PUBLICATIONS LLP, PLOT NO. 267, HUDA SAI NAGAR COLONY, BESIDE COMMUNITY HALL, VANASTHALIPURAM, RR DIST, HYDERABAD 500070. TG. CELL. 9348313999/8885727777.

EDITED, PRINTED, PUBLISHED & OWNED BY GURRAM PAPI REDDY, # H.NO.4-57, THORRUR VILLAGE, ABDULLAPURMET MANDAL, TURKAYAMAL MUNICIPALITY, RANGA REDDY DISTRICT.501511. TELANGANA. PRINTED AT: GARUDA PRINT-ERS, # H.NO.2-86/1, PLOT NO.23-SP, SYNO.417, SAGAR HIGHWAY, RANGANNAGUDA VILLAGE, ABDULLAPURMET MANDAL, TURKAYAMJAL MUNICIPALITY, RANGA REDDY DISTRICT.501510. TELANGANA. PUBLISHED AT: # H.NO.4-57, THORRUR VILLAGE, ABDULLAPURMET MANDAL, TURKAYAMJAL MUNICIPALITY, RANGA REDDY DISTRICT. 501511. TELANGANA....WWW.ARUNAPRABHA.COM.EMAIL.ARUNAPRABHADAILY@GMAIL.COM, RNI NO. TELTEL/2023/89778, CELL NO. 9700127889.